


RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

ద్వి భాషా దినపత్రిక

ROYAL JOURNLISAM

గుంటూరు, సంపుటి : 02 సంచిక : 67 | శుక్రవారం 4 - 4 - 2025 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 | వెల : రూ.2-00

GUNTUR VOL-02 ISSUE - 67 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 4 FRIDAY APRIAL 2025 PAGES : 8 Rs :2-00

## ఓపెన్ ఏఐ సీఈవో శామ్ ఆల్ట్‌మన్‌ను..

# ఏపీకి ఆహ్వానించిన సీఎం చంద్రబాబు



అమరావతి: ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ దిగ్గజ సంస్థ ఓపెన్ ఏఐ సీఈవో శామ్ ఆల్ట్‌మన్‌ను అమరావతికి ఆహ్వానించారు. రాష్ట్రంలో ఏఐ ఆధారిత అభివృద్ధికి గల అవకాశాలను పరిశీలించాల్సిందిగా కోరారు. భారతదేశం ఏఐకి త్వరగా అలవాటుపడిందని, భారతీయుల సృజనాత్మకత అద్భుతమని ఆల్ట్‌మన్ చేసిన ట్వీట్ కు చంద్రబాబు స్పందించారు. ఈ మేరకు ఆయనను ఏపీకి ఆహ్వానించారు. ఏఐలో భారత్ దూసుకుపోతోందని శామ్ ఆల్ట్ మన్ చేసిన వ్యాఖ్యల పట్ల చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఏఐ అభివృద్ధికి కేంద్రంగా మార్చేందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. "మీరు చెప్పింది అక్షరాలా నిజం! భారతదేశం తన ప్రయాణాన్ని ఇప్పుడే ప్రారంభించింది. ఆంధ్రప్రదేశ్ ఏఐ ఆధారిత అభివృద్ధికి కేంద్రంగా మారడానికి సిద్ధంగా ఉంది. మీ తదుపరి భారత పర్యటనలో మిమ్మల్ని అమరావతికి ఆహ్వానించడం నాకు సంతోషంగా ఉంది. భవిష్యత్తును రూపొందించడంలో మా విజన్‌ను మీతో పంచుకుంటాను" అని చంద్రబాబు పేర్కొన్నారు.రాష్ట్రం ఏఐతో పాటు క్వాంటం టెక్నాలజీలో కూడా ముందంజలో ఉంటుందని చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సాంకేతిక రంగంలో పెట్టుబడులు పెట్టడానికి సిద్ధంగా ఉందని, ఓపెన్ ఏఐతో కలిసి పనిచేయడానికి ఆసక్తిగా ఉందని తెలిపారు.

# అందుకే రెడ్ బుక్ పేరెత్తాను: మంత్రి నారా లోకేశ్

- మంగళగిరిలో పట్టాల పంపిణీ కార్యక్రమం: పాల్గొన్న మంత్రి నారా లోకేశ్
- రెడ్ బుక్ పేరు చెబితే వైసీపీ నేతలు బెంబేలెత్తుతున్నారని ఎద్దేవా



అమరావతి: రెడ్ బుక్ పేరు చెప్పగానే వైసీపీ నాయకులు బెంబేలెత్తుతున్నారని మంత్రి నారా లోకేశ్ ఎద్దేవా చేశారు. ఇప్పటికే ఒకరికి గుండెపోటు వచ్చిందని, మరొకరు బాత్రూమ్ లో పడి చేయి విరగ్గొట్టుకున్నారని వ్యంగ్యం ప్రదర్శించారు. తాను రెడ్ బుక్ పేరెత్తితే వైసీపీ నేతలు గగ్గోలు పెడుతున్నారని, చట్టాలు ఉల్లంఘించిన వారికే రెడ్ బుక్ వర్తిస్తుందని లోకేశ్ స్పష్టం చేశారు. మంగళగిరి నియోజ కవర్గం ఉండవల్లిలో నిరుపేద కుటుంబానికి శాశ్వత పట్టా అందించిన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... గత ప్రభుత్వం రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలు చేసిందని, తాము అంబేద్కర్ రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నా మని అన్నారు. తాము ప్రతిపక్ష నేత ఇంటి గేటుకు తాళ్లు కట్టలేదని, తప్పుడు కేసులు బనాయించడం లేదని వ్యాఖ్యానించారు.

**తప్పుడు ప్రచారం చేస్తున్నందుకే రెడ్ బుక్ పేరు చెప్పా :** కనిగిరి అసెంబ్లీ నియోజకవర్గంలో 35 వేల మంది ప్రజలు దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాలకు పొట్టచేతబట్టుకొని వలసలు వెళ్లారు. యువగళం పాదయాత్ర సమయంలో అక్కడ వలసలను నివారిస్తానని హామీ ఇచ్చా. ఆ మాటమేరకు కనిగిరిలో తొలి రిలయన్స్ సీబీజీ ప్లాంటు ఏర్పాటుచేశాం. అక్కడ ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి 50 వేల ఎకరాల భూములు ఇచ్చేందుకు తమ రైతులు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. దానిపై రిలయన్స్ డైరక్టర్ స్పందించి 50 ప్లాంట్లు అక్కడే ఏర్పాటుచేస్తామని అన్నారు. కరవు ప్రాంతంలో పెద్దఎత్తున యువతకు ఉపాధి కల్పించేందుకు ఇటువంటి ప్రాజెక్టులు తెస్తుంటే వైసీపీ వారికి కడుపు మంట దేనికి? బొబ్బలు వస్తాయంటూ దానిపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ఆ దుష్ప్రచారానికి ఫుల్ స్టాప్ పెట్టేందుకే అటువంటి వారిని రెడ్ బుక్ లోకి ఎక్కిస్తానని చెప్పా.

**జగన్‌కు సొంతవాళ్లను కలిసేందుకే తీరికలేదు**

సొంత చెల్లి, తల్లికి న్యాయం చేయలేని వారు మాకు చెబుతారా? ప్రిజనరీ ఆలోచనలన్నీ జైలువైపే ఉంటాయి. తప్పుచేశారు కనుక ఆయన ధైర్యంగా ప్రజల్లో తిరగలేకపోతున్నాడు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కంటే ఎక్కువ సెక్యూరిటీ జగన్ కు కల్పించాం. అధికారంలో ఉన్నప్పుడు ఆయన ఎవరినీ కలవలేదు, ప్రతిపక్షంలోకి వెళ్లిన తరువాత కూడా కనీసం కార్యకర్తలను కలిసే సమయం జగన్ కు లేదు. ప్రజలను కలిసే ఓపిక ఆయనకు ఎక్కడుంది?

ప్రజాస మస్యలపై చిత్తశుద్ధి ఉంటే ఐదేళ్లు ఆయన నివసించే ప్రాంతంలో ప్రజల సమస్యల ను ఎందుకు పరిష్కరించలేదు? పైగా ఆయన ఇంటిదారి కోసం పేదోళ్ల ఇళ్లను కూల్చారు. పేదలకు అండగా నిలిచే ప్రజాప్రభుత్వం మాది. మాతో అభివృద్ధి, సంక్షేమంలో పోటీపడలేక కులం, మతం, ప్రాంతం పేరుతో విద్వేషాలు సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారు. పాస్టర్ ప్రవీణ్ మరణం విషయంలో తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ఈ విషయంలో మా ప్రభుత్వం పారదర్శకంగా దర్యాప్తు చేస్తోంది. తప్పుచేసిన వారు ఎవరైనా వదిలే ప్రసక్తిలేదని స్పష్టంచేశారు.

# 400 ఎకరాల భూముల వ్యవహారంపై సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు

**తదుపరి ఉత్తర్వులు ఇచ్చే వరకు చర్యలు నిలిపివేయాలని ఆదేశం**

**అత్యవసరంగా ఆ భూమిలో కార్యకలాపాలు చేపట్టాల్సిన అవసరమేమొచ్చిందని ప్రశ్న**

**ఒక్కరోజులో వందల ఎకరాల్లో చెట్లు కొట్టేయడం సాధారణ విషయం కాదన్న సుప్రీంకోర్టు**




న్యూఢిల్లీ : కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూముల వ్యవహారంలో తెలంగాణ ప్రభుత్వంపై భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. తదుపరి ఉత్తర్వులు ఇచ్చేంత వరకు చర్యలు నిలిపివేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది.సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు తెలంగాణ హైకోర్టు రిజిస్ట్రార్ ఈరోజు మధ్యాహ్నం మధ్యంతర నివేదికను పంపిం చారు. హైకోర్టు నివేదికను జస్టిస్ గవాయ్ ధర్మాసనం పరిశీలించింది. చట్టాన్ని చేతుల్లోకి ఎలా తీసుకుంటారని ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. ఇది చాలా తీవ్రమైన అంశమని పేర్కొంది. కంచ గచ్చిబౌలి వ్యవహారానికి సంబంధించి వార్తా కథనాలను అమికస్ క్యూరీ జస్టిస్ గవాయ్ ధర్మాసనం ముందు ప్రస్తావించారు. ఈ కేసులో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని సుప్రీంకోర్టు ప్రతివాదిగా చేర్చింది.ఆ భూమిలో అత్యవసరంగా కార్యకలాపాలు చేపట్టాల్సిన అవసరం ఏమి వచ్చిందని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. ఒకవేళ అది అటవీ ప్రాంతం కాకపోయినప్పటికీ, చెట్లు కొట్టే ముందు అనుమతులు తీసుకున్నారా అని అడిగింది. ఒక్కరోజులో వందల ఎకరాల్లో చెట్లు కొట్టేయడం సాధారణ అంశం కాదని వ్యాఖ్యానించింది. తమ ప్రశ్నలకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సమాధానం చెప్పాలని స్పష్టం చేసింది. తదుపరి విచారణను ఈ నెల 16వ తేదీకి వాయిదా వేసింది.

# ఆ వ్యవహారంలో నాకు, సిద్దార్థరెడ్డికి సంబంధం లేదు: రోజా




అమరావతి: ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంపై ఇంతవరకు కేసులు నమోదు కాలేదని వైసీపీ నాయకురాలు, మాజీ మంత్రి రోజా అన్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించి అసెంబ్లీలో అన్ని విషయాలు స్పష్టంగా చెప్పామని తెలిపారు. ఆడుదాం ఆంధ్రలో ఎలాంటి అవినీతి జరగలేదని... అంతా నిబంధనల ప్రకారమే జరిగిందని చెప్పారు. ఈ వ్యవహారంలో తనకు, బైరెడ్డి సిద్ధార్థరెడ్డికి ఎలాంటి సబంధం లేదని చెప్పారు. ఆడుదాం ఆంధ్రలో అంతా పారదర్శకంగా జరిగిందని తెలిపారు. వైసీపీలో ఉన్న బలమైన నేతలను తొక్కడానికి తప్పుడు కేసులు పెడుతున్నారని మండిపడ్డారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తారనే భయంతోనే కేసులు పెడుతున్నారని విమర్శించారు. తనను అరెస్ట్ చేసి సంబరాలు చేసుకోవాలనే ఆశ వారికి ఉందని చెప్పారు. పేర్ని నాని, కొడాలి నాని, అంబటి రాంబాబును అరెస్ట్ చేయాలని చూస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో మహిళలపై దారుణాలు జరుగుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని రోజా విమర్శించారు. ముఖ్యమంత్రి నియోజకవర్గం కుప్పంలో కూడా గంజాయి పండిస్తున్నారని చెప్పారు. పోలీసులు టీడీపీ కార్యకర్తల్లా మారిపోయా రని విమర్శించారు. ఎంపీపీ, వైస్ ఎంపీపీ ఎన్నికల్లో కూడా పోలీసులు అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని అన్నారు. రెడ్ బుక్ కోసం కాకుండా... ఇచ్చిన హామీల అమలు కోసం ప్రభుత్వం పని చేయాలని చెప్పారు.

# వంగవీటి రాధాకు చంద్రబాబు కీలక బాధ్యతలు..



అమరావతి:ఏపీ రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. కూటమి లో పదవుల పంపకాల పైన చర్చ సాగుతోంది. 2024 ఎన్నికల సమయంలో కూటమిలోని మూడు పార్టీల్లో పలువురికి పదవులపైన హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే సీట్లు త్యాగం చేసిన వారికి ఎమ్మెల్సీలుగా అవకాశం ఇస్తామ ని చెప్పారు. చాలా మందికి ఇంకా అవకాశం దక్కదలేదు. 2019 నుంచి వంగవీటి రాధాకు హామీ అమలు కాలేదు. ఈ సమయంలో రాధా కీలక నిర్ణయానికి సిద్దమయ్యారు. దీంతో, చంద్రబాబు నుంచి పిలుపు వచ్చింది. సీఎంతో సమావేశం సమయంలో కీలక హామీ దక్కింది.మాజీ ఎమ్మెల్యే వంగవీటి రాధా గతంలో కాంగ్రెస్ నుంచి ఎమ్మెల్యేగా పని చేసారు. తరువాత ప్రజా రాజ్యం.. ఆ తరువాత వైసీపీలో చేరారు. 2019 ఎన్నికల సమయంలో రాధా విజయవాడ సెంట్రల్ సీటు ఆశించారు. అందుకు నిరాకరించిన జగన్ మచిలీపట్నం ఎంపీ సీటు ఇచ్చేందుకు సిద్దం అ య్యారు. విజయవాడ సెంట్రల్ నుంచి మల్లాది విష్ణుకు అవకాశం ఇవ్వాలని నిర్ణయించారు. కాగా, వంగవీటి రాధా పార్టీ వీడారు. టీడీపీలో చేరారు. ఆ సమయంలోనే వంగవీటికి ఎమ్మెల్సీ పదవి పైన హామీ దక్కింది. 2019 ఎన్నికల్లో టీడీపీ ఓడిపోయింది. దీంతో.. ఎమ్మెల్సీగా అవకాశం దక్కలేదు. దీంతో, రాధా మౌనంగా ఉండిపోయారు. వైసీపీ అధికారంలో ఉన్న సమయంలో కొడాలి నాని, వల్లభనేని వంశీ ఇద్దరూ తిరిగి వంగవీటి రాధా ను వైసీపీలోకి తెచ్చేందుకు ప్రయత్నాలు చేసారు. కానీ, సఫలం కాలేదు. 2024 ఎన్నికల సమయంలో రాధా జనసేనలో చేరుతారనే ప్రచారం సాగింది. పవన్, మనోహర్ తోనూ రాధా ప్రత్యే కంగా సమావేశం అయ్యారు. కూటమి ఖరారు కాగానే.. టీడీపీకి మద్దతుగా రాధా ప్రచారం చేసారు. 2024 లో కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత తొలి విడతలోనే రాధాకు ఎమ్మెల్సీ పదవి దక్కుతుందని భావించారు. ఇప్పటి వరకు పదవి దక్కలేదు. ఈ సమయంలోనే రాజకీయాల నుంచి రాధా తప్పుకుంటున్నారనే ప్రచారం సైతం పొలిటికల్ సర్కిల్స్ లో జరిగింది. దీంతో, టీడీపీ నాయకత్వం అలర్ట్ అయింది.తాజా పరిణామాల వేళ సీఎం చంద్రబాబుతో వంగవీటి రాధా భేటీ అయ్యారు. రాధాకు పదవి ఇవ్వక పోవటం పైన అనుచర వర్గం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. పార్టీ పిలుపు రావటంతోనే రాధా తాజాగా చంద్రబాబుతో సమావేశం అయినట్లు తెలుస్తోంది. తాజాగా ఎమ్మెల్సీల ఖరారులో ఒకే వర్గానికి చెందిన వారికి బీజేపీ, జనసేన నుంచి అవకాశం ఇచ్చిన అంశం ప్రస్తావనకు వచ్చింది. దీంతో, ఈ విడత పదవుల్లో ఖచ్చితంగా రాధాకు అవకాశం ఇస్తామనే హామీ దక్కినట్లు పార్టీ వర్గాల సమాచారం. సమావేశం తరువాత త్వరలోనే గుడ్ న్యూస్ ఉంటుందని తన మద్దతు దారులతో రాధా చెప్పినట్లు తెలుస్తోంది. దీంతో.. రాధాకు ఎమ్మెల్సీ పదవి ఇస్తారా..లేక, నామినేటెడ్ పదవి కట్టబెడతారా అనేది ఆసక్తి కరంగా మారుతోంది.

# లిక్కర్ కేసులో మిథున్ కు భారీ షాక్ - ఇక నెక్స్ట్..!



అమరావతి: ఏపీ రాజకీయాలు ఆసక్తి కరంగా మారుతున్నాయి. కూటమి ప్రభుత్వం వైసీపీ పాలనలో అవినీతి - అక్రమాలు చోటు చేసుకున్నాయంటూ పలు కేసులు నమోదు చేసిం ది. వైసీపీ నేతలను అరెస్ట్ చేస్తున్నారు. లిక్కర్ అమ్మకాల్లో అక్రమాలు జరిగాయంటూ టీడీపీ నేతలు తీవ్ర స్థాయిలో ఆరోపణ లు చేసారు. సీఐడీకి విచారణకు అప్పగించారు. పార్లమెంట్ లోనూ ఈ అంశం పైన ఎంపీ లావు శ్రీ క్రిష్ణదేవరాయులు ప్రస్తావన చేసారు. కేంద్ర హెూం మంత్రి అమిత్ షా కు ఫిర్యాదు చేసారు. ఈ కేసు లో ఇప్పుడు ఎంపీ మిథున్ రెడ్డి కేంద్రంగా కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి.లిక్కర్ కేసులో వైసీపీ లోక్ సభా పక్ష నేత మిథున్ రెడ్డి హైకోర్టులో ముందస్తు బెయిల్ కోసం పిటీ షన్ దాఖలు చేసారు. పిటిషన్‌ను ధర్మాసనం డిస్మిస్ చేసింది. కూటమి ప్రభుత్వం ఏర్పాటు తరువాత లిక్కర్ అమ్మకాల్లో అక్రమాలు జరిగాయింటూ గతేదాడి సెప్టెంబరు 23న సీఐడీ పోలీ సులు కేసు నమోదు చేశారు. దీంతో కేసులో తన పేరు చేర్చి ఎక్కడ అరెస్టు చేస్తారేనే అనుమానం తో హైకోర్టును ఎంపీ మిథున్ రెడ్డి ఆశ్రయించారు. తనకు ముందస్తు బెయిల్ మంజూరు చేయలని కోరుతూ పిటిషన్ దాఖలు చేశారు.

## ఎండాకాలం ఎండవేడిమికి ప్రజలు ఇబ్బంది పడకుండా..

# ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి: కలెక్టర్ జె.వెంకట మురళి

**-ప్రజలకు మంచినీటి ఎద్దడి రాకుండా ముందస్తు చెర్యలు తీసుకోవాలి**

**-చలివేంద్రాలలో ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలి**



రాయల్ జర్నలిజం(బాపట్ల) ఏప్రియల్ 03: వేసవి కాలంలో ప్రజలు వడగాల్పులకు, త్రాగునీటికి ఇబ్బంది పడకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్లో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఏప్రిల్ మాసం నుండి జూన్ మాసం వరకు ఎండ తీవ్రత ఎక్కువగా ఉంటుందని, వడగాల్పులు ఎక్కువగా ఉంటాయని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి తెలిపారు. ప్రజల కొరకు చలివేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. చలివేంద్రాలలో ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలని అన్నారు. ఉపాధి హామీ పనులు జరిగే చోట పనులను ఎండ రాకముందు, ఎండ తీవ్రత తగ్గిన తర్వాత మొదలు పెట్టాలన్నారు. ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు పనులకు విరామం ఇవ్వాలన్నారు. అత్యవసరమైన పరిస్థితిలో పనిచేయవలసి వస్తే అక్కడ వారిని మంచి నీళ్ళు, ఎలక్ట్రోనీళ్లు, పండ్లరసాలు తీసుకోవాలన్నారు. వడదెబ్బ తగిలినప్పుడు వారిని వేడి ప్రదేశం నుండి చల్లని ప్రదేశానికి తీసుకు వెళ్లాలన్నారు. ఒళ్ళు వెచ్చబడినట్లైతే చల్లని తడి గుడ్డతో ఒళ్ళు తుడవాలన్నారు. చల్లని నీటిని తీసుకోవాలని తెలిపారు. వెచ్చదనం తగ్గన పరిస్థితుల్లో వారిని వెంటనే 108,104 లో ఆసుపత్రికి తరలించాలని అన్నారు. వడదెబ్బ కారణంగా మరణాలు జరగకుండా చూసుకోవాలని, ఎండాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి పత్రికలు, కరపత్రాలు, దేవాలయాలు, మసీదులు, చర్చిలలో ఉండే మైకుల ద్వారా ప్రజలకు అవగాహన కలిగే విధంగా ప్రచారం చేయాలని వైద్య శాఖ అధికారులకు తెలిపారు. ఆశా వర్కర్లు ఒంటరి వృద్ధ మహిళల ఆరోగ్య పరిస్థితులను ప్రతిరోజు పర్యవేక్షించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆయన ఆదేశించారు. డయేరియా వ్యాధి సోకకుండా అన్ని జాగ్రత్త తీసుకోవాలని ఆయన అన్నారు. సచివాలయ పరిధిలో త్రాగునీటిని అన్ని రకాల పరీక్షలు చేయడానికి సచివాలయ సిబ్బందికి శిక్షణ ఇవ్వడమైనదని తెలిపారు. దోమల ద్వారా మలేరియా వ్యాధి సోకకుండా నీళ్లు నిల్వ ఉన్న ప్రదేశాలను గమనించి నీళ్లు నిలువ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన అన్నారు. గ్రామాలలో, పట్టణాలలో ప్రజలు ప్రతి గురువారం రాత్రికి డ్రమ్ములలోని నీటిని తీసివేయాలని, శుక్రవారం ఉదయం వాటిని ఎండబెట్టి సాయంత్రం నీళ్లు నింపుకునే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. ప్రజలకు కుక్కల బెడద లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. 70 సంవత్సరాల పైబడిన వారికి ఆయుష్మాన్ భారత్ కింద కార్డు జారీ చేయుటకు చర్యలు తీసుకోవాలని, అందుకు ఈకేవైసీ చేయించాలని జిల్లా వైద్యాధికారులను ఆయన ఆదేశించారు . దీని ద్వారా వారికి ఐదు లక్షల వరకు వైద్య సేవలు వర్తిస్తాయని తెలిపారు. ఈ కార్డు ఉన్నవారు ఇతర రాష్ట్రాల్లో కూడా వైద్య సేవలు పొందవచ్చని తెలిపారు. గ్రామాలలో, పట్టణాల్లో శానిటేషన్ పై జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి అధికారులను ఆరా తీశారు. శానిటేషన్ పై ఐవిఆర్ఎస్ ద్వారా సర్వే చేస్తున్నట్లు ఆయన తెలిపారు. 42 శాతం మంది అసంతృప్తి వ్యక్త పరిచినట్లు ఆయన తెలిపారు. ప్రతిరోజు సిబ్బంది ఇంటింటికి వెళ్లి తడి చెత్త, పొడి చెత్త, ప్రమాదకర వస్తువులను వేరువేరుగా సేకరించాలని, వాటిని ఎస్ డబ్ల్యూ పిసి ప్రదేశంలో పడవేయుటకు చర్యలు తీసుకోవాలని ఆయన జిల్లా పంచాయతీ అధికారిని ఆదేశించారు. సేకరించిన చెత్తను రోడ్లకు ఇరువైపులా పడవేస్తున్నట్లు గమనించడమైనదని తెలిపారు. కొన్నిచోట్ల వాటిని కాల్చివేస్తున్నట్లు తెలిపారు. ఇకపై చెత్తను ఎక్కడపడితే అక్కడ పడవేసినట్లు, కాల్చినట్లు తెలిసిన యెడల సంబంధిత అధికారులపై క్రమశిక్షణ చర్యలు తీసుకోబడతాయని ఆయన అధికారులను హెచ్చరించారు. త్రాగునీటి సమస్య రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మంచినీరు వృధా కాకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. నీటిని క్లోరినేషన్ జరుగుతుందా లేదా, నీటి పరీక్షలు జరుగుతున్నాయా లేదా అని అధికారులు పర్యవేక్షించాలన్నారు. ఎస్ డబ్ల్యూ పిసిలు లేని చోట్ల వాటికి కావాల్సిన మౌలిక సదుపాయాల కొరకు సంబంధిత అధికారులతో చర్చించి వాటిని ఏర్పాటు చేసుకోవాలని ఎంపీడీవోలను ఆయన ఆదేశించారు. కొన్నిచోట్ల ఎస్ డబ్ల్యూ పిసిలు ఉన్న వాటిని పాక్షికంగా మాత్రమే వాడుతున్నారని, వాటిని పూర్తిస్థాయిలో వినియోగించడానికి చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులలోని నీటి నిల్వలపై జిల్లా కలెక్టర్ ఆర్.డబ్ల్యూ. ఎస్ అధికారులను ఆరా తీశారు. వేసవి కాలంలో ఎక్కడ నీటి ఎద్దడి రాకుండా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులు ఆదేశించారు. నీటి సరఫరా లో పైపుల లీకులను గమనించి ఎప్పటికప్పుడు మరమ్మత్తులు చేయించాలని, నీరు వృధా కాకుండా చూడాలని, నీరు కలుషితం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. తక్కువ లోతుల గల బోర్ల నుండి నీటిని వాడవద్దని, అవి కలుషితంకు గురి అవుతున్నాయని ప్రజలకు అవగాహన కలిగే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. గ్రామ సచివాలయ మరియు వార్డు సచివాలయ పరిధిలో నిర్వహించే సర్వేలను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లాలోని కొన్ని మండలాల్లో ఇంటి వద్ద పని కి సంబంధించి సర్వే పూర్తి కాలేదని, వాటిని ఈ నెల ఆరవ తేదీ లోపు పూర్తి చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. విలేజ్ ప్రొఫైల్ ఆధారంగా వాటిని సరిచూసుకోవాలని ఆయన తెలిపారు. ఆరు సంవత్సరంలోపు పిల్లల యొక్క ఆధార్ ఎన్రోల్మెంట్ ను అంగన్వాడి మరియు ఏఎన్ఎంల సహకారంతో ఈనెల 10వ తేదీలోపు పూర్తి చేయాలని ఎంపీడీవోలను ఆయన ఆదేశించారు. ప్రతి గ్రామంలో వ్యక్తిగత అవసరాలు, సామూహిక అవసరాలపై సర్వే నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఎంపీడీవోలను ఆదేశించారు. గ్రామాలలో పశువుల కొరకు పచ్చి గడ్డి పెంచేందుకు ప్రభుత్వ భూములను, వాగులు, కాలువలు, కుంటల ప్రక్కన భూములను గుర్తించి నివేదిక తయారు చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఆ భూములలో బోర్లను ఏర్పాటు చేసి వాటి ద్వారా ఆ ప్రదేశంలో పచ్చగడ్డిని పెంచి వాటిని అమ్మి, గ్రామాల యొక్క తలసరి ఆదాయం పెంచాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు వెళుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, జిల్లా రెవెన్యూ అధికారి డి గంగాధర్ గౌడ్, జిల్లా వైద్యాధికారి డాక్టర్ విజయమ్మ, జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ ఇ అనంతరాజు, బాపట్ల మున్సిపల్ కమీషనర్ రఘునాథ్ రెడ్డి,బాపట్ల డిఎల్ డివో విజయలక్ష్మి, వీక్షణ సమావేశం ద్వారా మున్సిపల్ కమిషనర్లు, అన్ని మండలాల ఎంపీడీవోలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# పోలీసులకు సమాచారం ఇస్తే ఆ ఇంటిపై నిరంతర నిఘా ఉంచుతారు: ఎస్పీ తుషార్ డూడి

**- ప్రతి ఒక్కరు తమ ఇళ్లకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి**

**- విలువైన వస్తువులను బ్యాంకు లాకర్లలో(లేదా)ఇతర సురక్షితమైన ప్రదేశంలో భద్రపరుచుకోవాలి**




రాయల్ జర్నలిజం(బాపట్ల) ఏప్రియల్ 03: తాత్కాలికంగా ఇంటికి తాళాలు వేసి విహార యాత్రలు, తీర్థయాత్రలకు ఇతర ప్రాంతాలకు వెళ్లేవారు స్థానిక పోలీస్ స్టేషన్‌లలో సమాచారం ఇచ్చి వెళ్లాలని ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ జిల్లా ప్రజలకు తెలిపారు. వేసవి సెలవులను ఆసరాగా చేసుకొని తాళం వేసిన ఇళ్లలో జరిగే దొంగతనాలను అరికట్టేందుకు ప్రజలు పోలీస్ శాఖకు సహకరించాలని గురువారం ఎస్పీ సూచించారు. వేసవి సెలవుల్లో ఇంటికి తాళాలు వేసి విహార యాత్రలు, తీర్థయాత్రలకు వెళ్లేవారు స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్పీ సూచించారు. సమాచారం ఇవ్వడం వల్ల ఆ ఇంటిపై నిరంతర పోలీస్ నిఘాను ఉంచడానికి అవకాశం ఉంటుందన్నారు. ఆ ప్రాంతాల్లో పెట్రోలింగ్‌ను సమర్థవంతంగా నిర్వహిస్తూ నిఘాను పటిష్టం చేస్తామన్నారు. దొంగలు తాళం వేసి ఉన్న ఇళ్లను ఎంచుకుని ఎక్కువగా దొంగతనాలకు పాల్పడే అవకాశం ఉందన్నారు. విహారయాత్రలకు వెళ్లేవారు ఇంటికి తాళం వేసి వెళ్లేటప్పుడు ఇంటిలో ఉన్న విలువైన వస్తువులను బ్యాంకు లాకర్లలో (లేదా) ఇతర సురక్షితమైన ప్రదేశంలో భద్రపరుచుకోవాలని సూచించారు. ఇంటిని గమనిస్తూ ఉండాలని పొరుగువారికి తెలపాలన్నారు. ఎప్పటికప్పుడు వారికి ఫోన్ చేసి వివరాలు తెలుసుకుంటూ ఉండాలన్నారు. వీలైనంత వరకు ఇంటి చుట్టూ సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. సీసీ కెమెరాల ఫుటేజ్ ను సెల్ ఫోన్ లలో చూసుకునే విధంగా అనుసంధానం చేసుకోవాలన్నారు. ఎవరైనా అనుమానాస్పదంగా ఇంటి పరిసరాలలో సంచరిస్తుంటే స్థానిక పోలీసులకు సమాచారం అందిస్తే వారిని అదుపులోకి తీసుకొని విచారించే అవకాశం ఉంటుందన్నారు. ఇంటిలోపల, బయట లైట్లు వేసి ఉంచాలన్నారు దాని ద్వారా దొంగలు ఇంటిలో వారు ఉన్నారు అనే భావనతో దొంగతనాలకు పాల్పడకపో వచ్చునని తెలిపారు. వేసవి కారణంగా రాత్రి సమయాలలో వేడిని తట్టుకోలేక చాలామంది ప్రజలు ఆరుబయట నిద్రించడం, ఇంటి తలుపులు తెరచి ఆదమరచి నిద్రించడం జరుగుతోందన్నారు. ఇదే అవకాశంగా తీసుకొని నేరస్తులు ఇండ్లలోకి చొరబడి చోరీలకు పాల్పడే అవకాశం ఉందన్నారు. ఈ విషయాన్ని ప్రజలు గమనించి రాత్రి సమయాలలో ఇంటి తలుపులు తెరచి నిద్రించరాదని హెచ్చరించారు. ఆరుబయట నిద్రించే వారి ఇంటికి తాళం వేసుకొని దానిని భద్రపరుచుకోవాలన్నారు. ముఖ్యంగా ఇండ్లలోని విలువైన వస్తువులు, నగదును బీరువాల్లోనే దాచుకునే అవకాశం ఉన్న కారణంగా బీరువా తాళాలు వేసుకోవా లని సూచించారు. ఈ విధంగా చేయ డం వలన ఆ ఇండ్లలో చోరీలను అరికట్టడానికి పోలీసులకు వీలవుతుం దన్నారు. వేసవి కాలంలో చోరీలు జరగకుండా ప్రజలు పోలీసులకు సహకరించాల్సిందిగా జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు. ప్రతిరోజు పోలీస్ స్టేషన్ ల పరిధిలో ఉన్న తాళం వేసి ఉన్న గృహాల యొక్క సమాచారాన్ని సేకరించుకొని, రాత్రి గస్తీ తిరిగే సిబ్బందికి సదరు సమాచారం అందజేయాలని ఎస్పీ పోలీస్ అధికారులకు తెలిపారు. గస్తీ సిబ్బంది ఆ గృహాలను తరచూ సందర్శించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. రాత్రిపూట గస్తీ తిరిగే సిబ్బంది పోలీస్ సైరన్ వేసుకుంటూ తిరగాలన్నారు. అనుమానాస్పదంగా ఉన్న ప్రతి ఒక్కరినీ క్షుణ్ణంగా తనిఖీ చేసి విచారించాలన్నారు. మొబైల్ సెక్యూరిటీ చెక్ డివైస్ ద్వారా వారి వేలిముద్రలు స్కాన్ చేయాలన్నారు. అనుమానితులు ఎక్కడైనా నేరం చేసినట్లు దానిలో వస్తే వారిని అదుపులోకి తీసుకొని విచారించాలన్నారు. తద్వారా నేరస్తులను సులువుగా గుర్తించవచ్చునని, అప్పుడే దొంగతనాలను నివారించగలు గుతామని ఎస్పీ పోలీస్ అధికారులకు తెలిపారు.

# కాకినాడ క్యాంపస్ ను ఆకస్మిక తనిఖీ చేసిన వీసీ ప్రసన్నశ్రీ

కాకినాడ రూరల్ ఏప్రియల్, 3 :ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఎం.ఎస్.ఎన్. క్యాంపస్ ను వీసీ ఆచార్య ఎస్. ప్రసన్నశ్రీ ఆకస్మిక తనిఖీ చేశారు. క్యాంపస్ ప్రాంగణాలను, కార్యాలయాలను,వసతీ గృహాలు పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు తెలియజేశారు. క్యాంపస్ ప్రిన్సిపాల్ కార్యాలయంలో సిబ్బంది హాజరు, పనితీరుపై ప్రిన్సిపాల్ ఆచార్య ప్రశాంతిశ్రీ ని అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం పీజీ అడ్మిషన్లు జరుగుతున్న నేపధ్యంలో అన్ని కోర్సులు సీట్లు పూర్తి స్థాయిలో భర్తీ అయ్యే విధంగా కార్యాచరణ రూపొందించాలన్నారు. అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది క్రమశిక్షణతో సమయ పాలన పాటించాలని, విద్యార్థులను సొంత పిల్లలుగా భావించి విద్యాబుద్దులు నేర్పించాలని సూచించారు. అందరికీ ఉన్నత విద్య అందించాలనే మల్లాడి సత్యలింగం నాయకర్ వంటి మహనీయుల ఉన్నత లక్ష్యాలు ఈ క్యాంపస్ ద్వారా సాకారం కావాలని, దానికి ప్రతీ ఒక్కరు కృషి చేయాలన్నారు.తర్వాత వసతి గృహాన్ని సందర్శించిన వీసీ సిబ్బందిపై సీరియస్ అయ్యారు. వసతి గృహాన్ని, మెస్ ను పరిశుభ్రంగా ఉంచుకోవాలని నాణ్యమైన భోజన విద్యార్థులకు అందించాలన్నారు. క్యాంపస్ ను పరిశుభ్రంగా ఉంచుకోవడంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే చక్కని వాతావరణంలో చదువుకోవడానికి వీలవుతుందని చెప్పారు. సమష్టిగా పని చేసి కాకినాడ ఎం.ఎస్.ఎన్.క్యాంపస్ కు మంచి పేరు తీసుకురావాలని సూచించారు.

# తిరునాళ్ల మహోత్సవం పై రెండవ సమీక్షా సమావేశం



**రాయల్ జర్నలిజం (కాకుమాను)**

కాకుమాను మండల పరిధిలోని కొండపాటూరు గ్రామంలో వేంచేసి ఉన్న"శ్రీ పోలేరమ్మ" అమ్మవారి దేవస్థానంలో గురువారం వార్షిక తిరునాళ్ల జాతర ఉత్సవాల నిర్వాహణ ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో కాకుమాను తహసిల్దార్ వెంకటస్వామి అధ్యక్షతన రెండవసమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెనాలి డిఎల్పిఓ స్వరూప రాణి, గ్రామ సర్పంచ్ యర్రకుల సుజాత ఉత్సవ కమిటీ చైర్మన్ ముత్తినేని అనిల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూశాఖల సమన్వయంతో తిరునాళ్లను ఘనంగా నిర్వహించాలని ఆయన అన్నారు.తిరునాళ్ల సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు నిర్వహించాలని సూచించారు.విద్యుత్ సౌకర్యం ,గ్రామోత్సవ నిర్వహణ , త్రాగునీరు, రోడ్లు, తదితర మౌలిక వసతులు పై చర్చించారు.కార్యక్రమంలో మండల ఎంపీడీవో యుగ కీర్తి, దేవస్థానం ఈవో సురేష్ బాబు, సీఐ గన్నవరపు శ్రీనివాసరావు ,ఎస్సై పృథ్వి ఏకనాథ్, ఎక్సేంజ్ ఎస్సై శివప్రసాద్,ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు పాల్గొన్నారు.

## ముగ్గురు శిశువుల కు జన్మనిచ్చి ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న తల్లికి ..

# "కోటిరెడ్డి చారిటబుల్ ట్రస్ట్" చేయూత...



రాయల్ జర్నలిజం(బాపట్ల) ఏప్రియల్ 03: ఒకే కాన్పు లో ముగ్గురు పిల్లలకు జన్మనిచ్చిన ఓ తల్లి ఆర్థికంగా ఇబ్బంది పడుతుందని సమాచారం అందుకున్న కోటిరెడ్డి చారిటబుల్ ట్రస్ట్" వారు లక్ష రూపాయిల చెక్కును అందించి ఆర్థికంగా కొంత బరోసా కల్పించారు. వివరాల్లోకి వెళితే బాపట్ల జిల్లా చీరాల నియోజకవర్గం చీరాల పట్టణంలోని స్వర్ణ రోడ్డులో ఉన్న రజక చెరువు పక్కన నివాసం ఉంటున్న కోమట్ల ధనలక్ష్మి కి 9 నెలలు నిండకుండా ఏడో నెలలో నొప్పులు రావడంతో చీరాలలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం వెళ్ళగా ఆ ఆసుపత్రి వారు వెంటనే గుంటూరు తీసుకు వెళ్ళమని చెప్పడం జరిగింది. ఆమె భర్త కోమట్ల లక్ష్మణ మార్చి 13వ, తేదీన గుంటూరు కనుమూరి హాస్పటల్లో ధనలక్ష్మిని చేర్పించగా ఒకే కాన్పులో ఇద్దరు మగ బిడ్డలు, ఒక ఆడ శిశువుకు కనుమూరి హాస్పటల్లో జన్మనివ్వడం జరిగింది. వారిలో ఒక మగ బిడ్డ చనిపోగా మిగిలిన ఇద్దరి పిల్లలను %×జఖ% లో బాక్సుల్లో ఉంచి వైద్యం చేస్తున్నారు, వీరికి వైద్యం ఖర్చులు సుమారు 15 లక్షల రూపాయలు అవుతుందని డాక్టర్ చెప్పడం జరిగింది. ధనలక్ష్మి భర్త కోమట్ల లక్ష్మణ తాపీ పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్న అతనికి అంత స్థోమత లేకపోవడంతో వారి నివాసం ఉంటున్న చుట్టుపక్కల వారు తలా కొంత డబ్బులను పోగుచేసి వారికి ఇచ్చారు. విషయం కుమ్మరి కోటిరెడ్డి కెకెఆర్ చారిటబుల్ ట్రస్ట్ వారికి తెలిసి, నేడు పసికందుల తండ్రి ఐన లక్ష్మణ కు అమెరికాలో ఉంటున్న "కుమ్మరి కోటిరెడ్డి చారిటబుల్ ట్రస్ట్" అధ్యక్షుడు ఓటికుండల విజయభాస్కర్ రెడ్డి స్పందించి వారి మిత్రబృందం తో కలిసి లక్ష రూపాయలు చెక్కును తన తండ్రి గారైన ఓటికుండల శ్రీనివాసరెడ్డి మరియు కుమ్మరి కోటిరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ కార్యదర్శి ఓటికుండల లక్ష్మణరావు, కోశాధికారి కుమ్మరి అంజిరెడ్డి, సభ్యులు వేజండ్ల శ్రీనివాసరావు, రామయ్య మరియు రాతమశెట్టి సత్యనారాయణ లు వెళ్లి చెక్కును అందజేయగా రాతమశెట్టి సత్యనారాయణ మరో 5000/- రూపాయలను అదనంగా పసికందుల తండ్రి లక్ష్మణ కు అందజేశారు. పసికందుల తండ్రి లక్ష్మణ ఆర్థిక సహాయం అందించిన ట్రస్ట్ వారికి ఎప్పటికీ రుణపడి ఉంటామని వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపి ఇంకా ఎవరైనా దాతలు ఉంటే ముందుకు రావాలని కోరారు. ఫోన్ నెంబర్ 8977595304.

## ఘనంగా బెరాకా మినిస్ట్రీస్ సిల్వర్ జూబ్లీ మహోత్సవాలు

### కుష్టు రోగులకు, అంధులకు,విధవరాండ్రులకు, వస్త్రాలు,ఆర్థిక సాయం అందజేత



కాకినాడ రూరల్(రాయల్ జర్నలిజం)ఏప్రియల్, 3 : కాకినాడ రూరల్ చీడిగ గ్రామంలో బెరాకా మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో కుష్టు రోగుల పరిచర్య చేయుడం జరిగిందని బెరాకా మినిస్ట్రీస్ వ్యవస్థాపకుడు రెవ. బి.దివాకర్ మీడియాకు తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాకినాడ జిల్లా పాస్టర్ అధ్యక్షుడు డీజే సామ్యూల్ సాగర్, ఎండి రాజు,దడాల జాషువా గిరి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా అధ్యక్షుడు డీజే సామ్యూల్ సాగర్ మాట్లాడుతూ బెరాకా మినిస్ట్రీస్ సిల్వర్ జూబ్లీ మహోత్సవాలలో భాగంగా ప్రతి సంవత్సరం కుష్టు రోగులు పరిచర్య, బ్లైండ్ పరిచర్య ,హెచ్ఐవి వ్యాధిగ్రస్తులు, విధవరాలు, అనాధ పిల్లలకు అనే రకాలుగా సేవలు అందించడం జరుగుతుందని అన్నారు. బరాక మినిస్ట్రీస్ వ్యవస్థాపకుడు రెవ. బి దివాకర్ ప్రజలలో మమేకమే క్రీస్తు ప్రేమను చాటాలనే ఉద్దేశంతో ఈ విధంగా సేవ చేయడం చాలా సంతోషకరంగా ఆనందంగా ఉందన్నారు. పాస్టర్ విజయకుమార్ మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో ఇంచుమించు వంద మంది కుష్టు రోగులు అలాగే వంద మంది అంధులు, వంద మంది ఎయిడ్స్ రోగులు నూతన వస్త్రాలు,ఆర్థిక సహాయాన్ని, ప్రేమ విందును ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు.వ్యవస్థాపకుడు దివాకర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం దేవుడు అనేక రకాలుగా మనకు మంచి చేస్తున్నాడు అందులో కొంత భాగాన్ని తీసి నేను సమాజానికి దూరంగా ఉంటూ వారి జీవనాన్ని సాగిస్తున్న వారి అందరిని ఈ విధంగా క్రీస్తు ప్రేమ తెలియచేయాలని తపన తో ఈ సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రదర్ ఉప్పాడ మోసే, పి.సాల్మన్ రాజు,ఎం.హనోకు,బి.కిరణ్ బాబు, డేవిడ్ రాజ్ ,ఆనంద్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ బీచ్ పనులను వేగవంతం చేసి, సకాలంలో పూర్తి చేయాలి



కాకినాడ(రాయల్ జర్నలిజం)ఏప్రియల్, 3 : కాకినాడ ఎన్టీఆర్ బీచ్ లో జరుగుతున్న పనులను వేగవంతం చేసి, సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. కాకినాడ రూరల్ మండలం సూర్యారావుపేట వద్ద నన్ను ఎన్టీఆర్ బీచ్ లో జరుగుతున్న పనులను గురువారం జిల్లా కలెక్టర్ షణ్మోహన్..కాకినాడ రూరల్ నియోజకవర్గ శాసనసభ్యులు పంతం నానాజీతో కలిసి పరిశీలించారు. కాకినాడ సముద్ర తీర ప్రాంతంలో ప్రస్తుతం నిర్వహిస్తున్న వివిధ కార్యకలాపాలు, బీచ్ క్లీనింగ్,నూతనంగా చేపట్టబోయే వివిధ అభివృద్ధి కార్యకలాపాల పురోగతి, మరుగుదొడ్లు, తాగునీరు సదుపాయాలు ఏర్పాటుపై జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే ..పర్యాటక, కాకినాడ నగరపాలక సంస్థ, పంచాయతీ, కుడా తదితర శాఖల అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ సందర్శకులకు అణువుగా కాకినాడ ఎన్టీఆర్ బీచ్ ను సుందరంగా, ఆకర్షణంగా తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు. ఈ పనులపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. బీచ్ ప్రాంతానికి వచ్చే సందర్శకులు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని ఆస్వాదించే ందుకు అనువుగా బీచ్ పరిసరాలను సుందరంగా తీర్చిదిద్ధాలన్నారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చే పర్యాటకులకు ఎటువంటి అసౌకర్యానికి గురికాకుండా మెరుగైన సౌకర్యాలు అందించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం సముద్ర తీర ప్రాంతాల అభివృద్ధి పనులు చేపట్టిందని ఆయన తెలిపారు. వివిధ శాఖల అధికారులు ప్రణాళిక ప్రకారం పని చేసి బీచ్ పనుల్లో పురోగతి కనబరచాలని జిల్లా కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. ప్లాస్టిక్, తూటు, ఇతర పిచ్చిమొక్కలు తొలగించి క్లీన్ అండ్ గ్రీన్ గా బీచ్ పార్క్ ఉండేలా ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు.ఈ పరిశీలనలో ఇన్చార్జి పర్యాటక అధికారి చైత్రవర్షిణి, ట్రైనీ ఐపీఎస్ సుస్మిత, ఏపీటీడీసీ ఏఈ వెంకటేష్, కుడా ఈఈ సీహెచ్ .రామారావు, జిల్లా పంచాయతీ సిబ్బంది ఇతర అధికారులు, అధికారులు పాల్గొన్నారు.

## చేనేత కార్మికుల సంక్షేమానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి



రామచంద్రపురం(రాయల్ జర్నలిజం)ఏప్రియల్, 3 : కేంద్ర ప్రభుత్వం చేనేత కార్మికుల అభివృద్ధి, సంక్షేమం కోసం అమలు చేస్తున్న స్మాల్ క్లస్టర్ డెవలప్మెంట్ ప్రోగ్రాం ద్వారా మంజూరైన సోలార్ యూనిట్లను రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తండ్రి, కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం పంపిణీ చేశారు. ఆదివారపు పేటలోని శ్రీ శివ బాలయోగి మహారాజ్ చేనేత సహకార సంఘం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. చేనేత కార్మికులకు ప్రయోజనం చేకూర్చే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం స్మాల్ క్లస్టర్ డెవలప్మెంట్ ప్రోగ్రాం నిర్వహిస్తుందని, ఈ స్కీం ద్వారా ఇప్పటికే జాకాడ మోటర్లు, మిషన్లు మంత్రి సుభాష్ చే గతంలో పంపిణీ చేయడం జరిగిందన్నారు.సోలార్ యూనిట్లు పంపిణీ ద్వారా విద్యుత్ అంతరాయం ఉన్న సమయంలో కూడా నేత పని చేసుకునేందుకు అవకాశం ఉంటుందని సత్యం వెల్లడించారు. నేత కార్మికులను అన్ని రకాలుగా ఆదుకునేందుకు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు పలు పథకాలను అమలు చేస్తున్నాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో సొసైటీ అధికారులు,కూటమి నాయకులు, చేనేత కార్మికులు పాల్గొన్నారు.

## పోస్టల్,ఆర్ ఎంఎస్ పెన్షనర్స్ ధర్నా



కాకినాడ (రాయల్ జర్నలిజం)ఏప్రియల్, 3 : నేషనల్ కో -ఆర్డినేషన్ కమిటీ ఆఫ్ పెన్షనర్స్ అసోసియేషన్ సెక్రటరీ జనరల్ , సి.హెచ్.కెయు. ప్రెసిడెంట్ కె.రాఘవేంద్రన్ తమిళనాడు, ఆల్ ఇండియా పోస్టల్,ఆర్.ఏం ఎస్ హెడ్ క్వార్టర్స్ జనరల్ కార్యదర్శి డెబినాథ్ అస్సాం ఇచ్చిన పిలుపు మేరకు పోస్టల్,ఆర్ఎమ్ఎస్ పెన్షనర్స్ ప్రధాన తపాలా కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు.గత నెల 25న పార్లమెంట్లో పెన్షనర్స్ కు వ్యతిరేకంగా ఆమోదం తెలిపిన బిల్లు రద్దు చేసి,8వ వేతన సవరణను పెన్షనర్స్ కు కూడా వర్తింపచేయాలని డిమాండు చేశారు. ఆల్ ఇండియా పోస్టల్ , ఆర్.ఎం.ఎస్ పెన్సనర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ జి.వి.లక్ష్మీనారాయణ,వైస్ ప్రెసిడెంట్స్ మార్కేండేశ్వరావు,సత్యనారయణ,సుశీల, బాలా కామేశ్వరి,రమణమ్మ, ఉదయ కామేశ్వరి, కామాక్షి, కుర్మారావు,సూర్యనారాయణ, భాస్కరరావు, సర్వేశ్వరరావు,కాశీ ఆఫ్టాబ్ హుస్సేన్, వీరభద్రరావు, కొయ్య వీర్రాజు, త్రినాథరావు, రాంబాబు రామమోహనరావు నగేష్ రాజేశ్వరి,నాగేశ్వరావు,ఎన్ అప్పారావు. సిహెచ్.అప్పారావు కార్యదర్శి తురగాసూర్యారావు, కేంద్ర ప్రభుత్వ పెన్సనర్స్ సంఘం జనరల్ కార్యదర్శి కామ్రేడ్ సాయిరాం బి.ఏ.ఏస్.ఎన్ ఎల్ నాయకులు పాల్గొన్నారు.అసిస్టెంట్ సూపరింటెండెంట్ పోస్టల్ జి.రామకృష్ణకి వినతిపత్రాన్ని అందజేశారు.

## ప్రజలపై రాష్ట్ర ప్రభుత్వ విద్యుత్ భారాలకు నిరసనగా సిపిఎం ధర్నా




కాకినాడ (రాయల్ జర్నలిజం)ఏప్రియల్, 3 : ప్రజలపై రాష్ట్ర ప్రభుత్వం భారీగా వేస్తున్న విద్యుత్ చార్జీలకు నిరసనగా సిపిఎం కాకినాడ నగర కమిటీ ఆధ్వర్యంలో గురువారం ఉదయం కాకినాడ ఎపిఈపిడిసిఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వారి కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా సీనియర్ నేత దువ్వ శేషబాబ్జీ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తాము అధికారంలోకి వస్తే విద్యుత్ చార్జీల పెంచబోమని హామీ ఇచ్చిన సంగతి మరిచారా అని ప్రశ్నించారు. అదానీకి లాభాలు చేకూర్చే సెకి ఒప్పందం రద్దు చేయాలని, స్మార్ట్ మీటర్ల ఏర్పాటు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఎప్పుడో వాడిన విద్యుత్ కు ఇప్పుడు ట్రూ అప్ చార్జీలు, సర్దుబాటు చార్జీలు, ఎఫ్.పి.పి.సి.ఎ. చార్జీల పేరుతో భారాలు వేయడం దారుణమన్నారు. అదేవిధంగా టైం ఆఫ్ ది డే పేరుతో విద్యుత్ కీలకంగా ఉపయోగించే సమయాల్లో యూనిట్ ధర పెంచాలనే ప్రతిపాదన దుర్మార్గమైన చర్య అని దుయ్యబట్టారు. ప్రజల అత్యవసరాన్ని అవకాశం గా తీసుకుని అనేక విధాలుగా విద్యుత్ చార్జీల భారాలు వేయడం తగదన్నారు. ప్రభుత్వం స్పందించి భారాలు ఆపాలని లేనిపక్షంలో ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు.ధర్నా అనంతరం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఉదయ్ భాస్కర్ కు వినతి పత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నగర కన్వీనర్ పలివెల వీరబాబు, నగర కమిటీ సభ్యులు మలక వెంకట రమణ, డి. ప్రసాద్ లతో పాటు చంద్రమళ్ల పద్మ, మేడిశెట్టి వెంకటరమణ, కె. సత్తిబాబు, తలుపులమ్మ, వెంకట్రావు, స్వామి, యు. సత్యనారాయణ, జై రాం, మల్లేష్ , రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాప్రతినిధులకు ఆదర్శం చత్రపతి శివాజీ : డా అడ్డాల



కాకినాడ (రాయల్ జర్నలిజం)ఏప్రియల్, 3 : ప్రజల కోసమే ప్రభువు అన్న సూత్రం పాటించి వ్యక్తిగత విలాసాలకు ఎటువంటి వ్యయం చేయక ప్రజల సంక్షేమం కోసం పాటుపడిన చత్రపతి శివాజీ ప్రజాప్రతినిధులందరికీ ఆదర్శప్రాయులని డాక్టర్ అడ్డాల సత్యనారాయణ పేర్కొన్నారు. రమణయ్యపేటలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ వర్ధంతి ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యుద్ధ తంత్రాలలో మాత్రమే కాకుండా పరిపాలన విధానంలో కూడా ఆయన భారతదేశ రాజులలో అగ్రగన్యుడని అన్నారు. యుద్ధాన్ని చేసినా ఎన్నడు పవిత్ర స్థలాలను ధ్వంసం చేయకుండా అన్ని మతాలకు అనుకూలంగా ఉండే వారని అన్నారు. నిస్వార్థంగా ప్రజలకు సేవ చేయడం ,తాను చేస్తున్న పని పట్ల అంకితభావం చూపిన చత్రపతి శివాజీఅందరికీ ఆదర్శప్రాయులని అన్నారు .ఆయన 1680 ఏప్రిల్ 3న స్వర్గస్థులైనారని డాక్టర్ అడ్డాల తెలిపారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, బుద్ధరాజు సత్యనారాయణ రాజు, నిమ్మకాయల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## జమ్మలమడక నాగమణికి ఘన సన్మానం




కాకినాడ (రాయల్ జర్నలిజం)ఏప్రియల్, 3 : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉభయగోదావరి జిల్లాల మహిళా విభాగం జోనల్ ఇంచార్జ్, మాజీ ఏపీ సివిల్ సప్లైస్ కార్పొరేషన్ డైరెక్టర్ జమ్మలమడక నాగమణి ని మహిళా నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.మాజీ ఎంపీ మార్గాని భరత్ క్యాంప్ కార్యాలయంలో జమ్మలమడక నాగమణిని సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారం లో ఉన్న లేకున్నా ప్రజలకోసం నిస్వార్థంగా పనిచేసే నాయకురాలని ప్రభుత్వ విధానాలను ఎండగట్టే దమ్మున్న నాయకురాలు జమ్మలమడక నాగమణి అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ మహిళా అధ్యక్షురాలు,ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధి శ్యామల, పార్టీ మహిళా నాయకులు, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రామదేవల ఆశీస్సులు అందరికి అవసరం: జాని




కాకినాడ (రాయల్ జర్నలిజం)ఏప్రియల్, 3 : గ్రామ దేవత ఆశీస్సులు అందరికీ అవసరమని మోటారు రంగ సాంకేతికనిపుణులు ఎస్ ఆర్ ఎమ్ కల్చరల్ ప్రోగ్రామ్ కమిటీ చైర్మన్ పాలూరి జానకిరామారావు అన్నారు. బైరుపల్లిగ్రామములో ఉగాది వేడుక సందర్భంగా వినూత్న కార్యక్రమాలు నిర్వహించడమే కాక పండుగలు వాటి విశిష్టత విద్యార్థినీ విద్యార్థులకు అనేక పోటీలను నిర్వహించారు. గురువారం తో వేడుకలు ఘనంగా పూర్తిఅయ్యిందన్నారు.. .ఈ సందర్భంగా జానకి రామ్ మాట్లాడుతూ పూర్వీకులు ఏకార్యక్రమాలు నిర్వహించినా ముందుగాగ్రామ దేవతలు ఆశీస్సులు తీసుకుంటారని అన్నారు, మన తల్లిదండ్రుల ఆశీస్సులు తోపాటు భగవంతుని ఆశీస్సులు కూడా ముఖ్యమని చెప్పారు ప్రతి ఏడూ బైరుపల్లి గ్రామ దేవత అయిన పటాలమ్మ దేవత పూజలను స్వయంగా నిర్వహించడమే కాక భక్తులందరికీ తీర్థ ప్రసాదాలను అందజేశామన్నారు.కార్యక్రమంలో ఉపాధ్యక్షులు కే శ్రీనివాసరావు, కార్యదర్శి బెనర్జీ రావు, కార్యవర్గ సభ్యులు దేవేంద్రరావు శంకరప్ప, జగదీష్, సురేష్ బాబు, హెచ్ రమేష్, మురళీధర్, పాలూరి శ్రీనివాసమూర్తి, హరీష్, శంకరప్ప, కే సోమేశ్వరరావు తిప్పాచారి, బి సుబ్రహ్మణ్యం, బి రమేష్ బాబు, ఎన్ మధు,వై.వి పరశురామ్,వేముగంటి రాము, మద్వేష్, పాలూరి భీమసేనరావు, పాలూరి మోహనకృష్ణ తో పాటు అధిక సంఖ్యలో పాల్గొన్నారు పటాలమ్మ ఆలయ ట్రస్ట్ అధ్యక్షులు హెచ్ మురళీధర్, ఉపాధ్యక్షులు రమేష్, కార్యదర్శి పి శ్రీనివాసమూర్తిలు పాల్గొన్నారు విజేతులైన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులను అందజేశారు. అనంతరం సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు.



# సడెన్‌గా వడ్డీ రేట్లు తగ్గించిన దిగ్గజ బ్యాంకు.. కస్టమర్లకు షాక్.. రూ. 5 లక్షలపై ఎంతొస్తుంది?



అమరావతి : ప్రైవేట్ రంగ బ్యాంకుల్లో చూస్తే.. ఫిక్స్‌డ్ డిపాజిట్లపై ఆకర్షణీయమైన వడ్డీ రేట్లను అందించే బ్యాంకుల్లో యెస్ బ్యాంకు కూడా ముందువరుసలో ఉంటుందని చెప్పొచ్చు. కొద్ది రోజుల కిందటి వరకు ఇలా ఉన్నా.. ఆర్బీఐ కీలక రెపో రేట్లు తగ్గించినప్పటి నుంచి చూస్తే.. చాలా వరకు బ్యాంకులు ఫిక్స్‌డ్ డిపాజిట్ వడ్డీ రేట్లు క్రమంగా తగ్గిస్తూ వస్తున్నాయి. ఇప్పటికే హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు స్పెషల్ ఫిక్స్‌డ్ డిపాజిట్‌ను క్లోజ్ చేసి.. వడ్డీ రేట్లను తగ్గించేసింది. ఇప్పుడు మరో ప్రముఖ ప్రైవేట్ బ్యాంక్ అయిన యెస్ బ్యాంక్ కూడా సడెన్ షాక్ ఇచ్చింది. ఎంపిక చేసిన కొన్ని టెన్యూర్లపై ఎఫ్‌డీ వడ్డీ రేట్లను 25 బేసిస్ పాయింట్ల వరకు తగ్గించింది.ఈ క్రమంలోనే చాలా బ్యాంకులు ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వడ్డీ రేట్లను తగ్గిస్తూ.. కస్టమర్లను దూరం చేసుకుంటున్నాయన్న వాదన వినిపిస్తోంది. మరోవైపు వడ్డీ రేట్లు తగ్గుతుండటంతో.. కస్టమర్లు ఆందోళన చెందుతున్నట్లు తెలుస్తోంది. ఆర్బీఐ రెపో రేటు తగ్గిస్తుండటంతో.. ఇలా వడ్డీ రేట్లు తగ్గించడం బ్యాంకులకు అనివార్యంగా మారుతోంది.ఇప్పుడు ఈ బ్యాంకు.. రూ. 3 కోట్ల లోపు విలువైన డిపాజిట్లపై సాధారణ ప్రజలకు కనీసం 3.25 శాతం నుంచి గరిష్టంగా 7.75 శాతం వరకు వడ్డీ ఆఫర్ చేస్తోంది. ఇదివరకు ఇక్కడ 3.25 శాతం నుంచి 8 శాతంగా ఉండేది. 12- 24 నెలల టెన్యూర్ డిపాజిట్లపై అత్యధికంగా 7.75 శాతం వడ్డీ అందుతోంది. ఇదే సమయంలో సీనియర్ సిటిజెన్ల విషయానికి వస్తే.. ఇదే టెన్యూర్ డిపాజిట్స్‌పై కనీసం 3.75 శాతం నుంచి గరిష్టంగా 8.25 శాతం వడ్డీ అందిస్తోంది. అంతకుముందు ఇది 3.75 శాతం నుంచి 8.50 శాతంగా ఉండేది.7-14 రోజుల డిపాజిట్లపై 3.25 శాతం, 15-45 రోజులకు 3.70 శాతం వడ్డీ అందుతోంది. 46-90 రోజులు, 91-120 రోజులు, 121-180 రోజుల డిపాజిట్లపై 5 శాతం మేర వడ్డీ రేట్లు ఉన్నాయి. 181- 271 రోజుల డిపాజిట్లపై 6.25 శాతం, 272 రోజుల నుంచి 12 నెలల వ్యవధి డిపాజిట్లపై 6.50 శాతం వస్తోంది. ఇక 12-24 నెలల టెన్యూర్లపైనే సాధారణ ప్రజలకు అత్యధికంగా 7.75 శాతం, సీనియర్ సిటిజెన్లకు 8.25 శాతం వడ్డీ వస్తోంది. ఇక్కడ రూ. 5 లక్షలు జమ చేస్తే.. సాధారణ ప్రజలకు 24 నెలల్లో రూ. 82,964 వడ్డీ వస్తోంది. ఇదే సమయంలో సీనియర్ సిటిజెన్లు రూ. 88,708 వడ్డీ పొందుతున్నారు.

# గుజరాత్‌లో కుప్పకూలిన ఫైటర్ జెట్! ప్రమాదంలో పైలట్ మృతి



న్యూఢిల్లీ : గుజరాత్‌లో ఇండియన్ ఎయిర్ ఫోర్స్‌కు చెందిన ఫైటర్ జెట్ విమానం ప్రమాదవశాత్తూ కూలిపోయింది. జామ్‌నగర్‌లో బుధవారం రాత్రి ఈ ఘటన చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో ఎయిర్‌ఫోర్స్‌కు చెందిన పైలట్ మృతి చెందగా.. మరొకరు గాయపడ్డారు. నైట్ మిషన్‌లో భాగంగా జాగ్వార్ యుద్ధ విమానాన్ని పైలట్లు నడుపుతుండగా సాంకేతికలోపంతో ప్రమాదం చోటచేసుకుంది. ప్రమాదానికి గల కారణాలను తెలుసుకోడానికి కోర్ట్ ఆఫ్ ఎంక్వైరీకి ఆదేశించినట్టు ఎయిర్ ఫోర్స్ అధికారులు తెలిపారు. పైలట్ మృతి తీవ్ర విచారకరమని, కష్టసమయంలో ఆయన కుటుంబానికి భారత వైమానిక దళం అండగా ఉంటుందని కూడా ఎయిర్ ఫోర్స్ ఒక ప్రకటనలో పేర్కొంది.జామ్‌నగర్‌కు 12 కిలోమీటర్ల దూరంలోని సువర్ద గ్రామంలో జరిగిన ఈ ప్రమాదానికి సంబంధించిన వీడియోలు వైరల్ అవుతున్నాయి. విమానం కూలిన తర్వాత కాక్‌పిట్, వెనుక భాగం వేర్వురు ప్రాంతాల్లో పడ్డాయి. అనంతరం చెలరేగిన మంటల్లో కాక్‌పీట్ దగ్ధమయింది. రోజువారీ శిక్షణలో భాగంగా రెండు సీట్ల జాగ్వార్ యుద్ధ విమానాన్ని పైలట్లు నడిపినట్టు ఐఏఎఫ్ అధికారులు తెలిపారు. రెండు ఇంజిన్లు కలిగిన జాగ్వార్ యుద్ధ విమానం.. రన్‌వే లేకుండానే టేకాక్ కాగలదు. ఎయిర్ ఫోర్స్ విస్తృతంగా ఉపయోగించే ఈ యుద్ధ విమానాన్ని 70వ దశకంలో తొలిసారి ఇండియన్ ఎయిర్ ఫోర్స్‌లో చేర్చారు. గడిచిన కొన్నేళ్లలో అనేకసార్లు దీనిని అప్‌గ్రేడ్ చేశారు. లేజర్ గైడెడ్ బాంబులు, నైట్-విజన్ సామర్థ్యం దీని సొంతం. ఒకేసారి అనేక బాంబులు, మిస్సైళ్లను మోసుకెళ్లగలిగే జాగ్వార్.. అణు బాంబులు మోసుకెళ్లగలిగిన ఐఏఎఫ్‌లోని కొద్ది విమానాల్లో ఒకటి.

# డవుల జిల్లాకు రెక్కలొస్తున్నాయి..! తెలంగాణలో మరో ఎయిర్‌పోర్ట్‌కు వాయుసేన గ్రీన్ సిగ్నల్

హైదరాబాద్: ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న రోజు రానే వచ్చింది. దశాబ్దాలుగా ఎదురు చూస్తున్న విమానాశ్రయ కల నెరవేరబోతోంది. అడవుల జిల్లా ఆదిలాబాద్‌లో త్వరలోనే విమానం ఎగరబోతోంది. ఆదిలాబాద్? పౌరవిమానాశ్రయానికి వాయుసేన గ్రీన్? సిగ్నల్? ఇవ్వడంతో అటు ప్రజలు ఇటు పార్టీలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. ఆరు నెలల వ్యవధిలోనే రెండు ఎయిర్? పోర్టులకు అనుమతులు సాధించడం తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న అవిశ్రాంత కృషికి దక్కిన ఫలితమని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి హర్షం వ్యక్తం చేయగా, ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నామని బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్, ఎంపీ నగేష్ కేంద్ర ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఆదిలాబాద్? విమానాశ్రయాన్ని అభివృద్ధి చేసి, పౌరవిమాన సేవలను అందుబాటులోకి తీసుకురావాలని తెలంగాణ ప్రభుత్వం చేసిన అభ్యర్థనకు ఇండియన్ ఎయిర్ ఫోర్స్ ఓకే చెప్పింది. విమానాశ్రయంతో పాటు వాయుసేన శిక్షణా కేంద్రాన్ని నెలకొల్పే అవకాశాలను పరిశీలిస్తున్నట్లు లేఖలో తెలిపింది. ఈ శుభవార్తతో ఆదిలాబాద్ ప్రజానీకం మురిసిపోతోంది. పార్టీలకు అతీతంగా ఆదిలాబాద్ విమానశ్రయ ఏర్పాటు అంశంపై హర్షం వ్యక్తమవుతోంది. మామునూరు ఏర్పాటు తరహాలోనే ఆదిలాబాద్ ఎయిర్ పోర్ట్ అనుమతుల ఘనత మాదంటే మాదంటున్నాయి అధికార, ప్రతిపక్షాలు. ఏది ఏమైనా దశాబ్దాల కల నెరవేరబోతుండటంతో ఇన్నాళ్లకైనా అడవుల జిల్లాకు మంచి రోజులు రాబోతున్నాయని ఆనందం వ్యక్తం చేస్తోంది జిల్లా ప్రజానికం.ఆదిలాబాద్ విమానశ్రయ కల ఇప్పటి కాదు.. స్వాతంత్ర్యానికి ముందే ఇక్కడ విమానాలు ఎగిరిన ఘన చరిత్ర జిల్లా సొంతం. నిజాం కాలంలో యుద్ధవిమానాలకు ఊపిరిపోసిన చరిత్ర ఆదిలాబాద్‌కు ఉంది. 1930లోనే యుద్ధభూమికి వెళ్లే యుద్ధ విమానాలకు ఇంధనం నింపడానికి ఏకంగా 369 ఎకరాల భూమిలో ఏరోడ్రోమ్‌ను స్థాపించారు అప్పటి నిజాం రాజులు. 1947లో స్వాతంత్ర్యానంతరం ఈ ఏరోడ్రమ్ భారత వైమానిక దళం నియంత్రణలోకి వెళ్లాయి. 1970 చివరి వరకు పైలట్లకు శిక్షణ ఇవ్వడానికి ఉపయోగించే హెలికాప్టర్లకు ఇంధనం నింపే కేంద్రంగా ఉపయోగించారు. 2014లో ఏరోడ్రోమ్‌ను పూర్తి స్థాయి వైమానిక దళ స్టేషన్‌గా మార్చాలని %ఞాఖీ% ప్రతిపాదించింది. అదిగో అప్పటినుండి ఇప్పటి దాకా ఆ ఏరోడ్రమ్ లో ఎప్పుడెప్పుడు విమానం ఎగురుతుందా.. మా జిల్లా తలరాత ఎప్పుడు మారుతుందా అని ఎదురు చూడటం తప్ప, కల




సాకారమయ్యే ఆశ కనిపించడం లేదంటూ ఆవేదన వ్యక్తం చేస్తూ వచ్చింది జిల్లా ప్రజానీకం. ఎట్టకేలకు వాయి సేన గ్రీన్ సిగ్నల్ తో ఆకాశమంతా ఆశలను మోసుకొచ్చినట్టైంది.2017లో ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని ఏరోడ్రోమ్‌ను ఆనుకుని ఉన్న కచ్కంటి, ఖానాపూర్, తంతోలి, అనుకుంట గ్రామాల పరిధిలో 1,592 ఎకరాల భూమిని రెవెన్యూ అధికారులు గుర్తించడంతో విమానశ్రయ ఆశలకు ఊపిరిపోసినట్టైంది. 2018లో ఇదే హామీని ఎన్నికల్లో తెర మీదకి తెచ్చిన బీజేపీ, ఎంపీ స్థానాన్ని కైవసం చేసుకుంది. దీంతో 2019లో ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో విమానాశ్రయం ఏర్పాటుకు ఉన్న పరిస్థితులపై ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా డిప్యూటీ మేనేజర్ అమిత్ కుమార్, అసిస్టెంట్ జనరల్ మేనేజర్ నీరజ్ గుప్తాలతో కూడిన బృందం సర్వే చేసి ఓ రిపోర్ట్ ను కేంద్రానికి పంపింది. తాజాగా 2023 లోను బీజేపీ ఎన్నికల హామీలోకి చేరిన విమానశ్రయ ఏర్పాటు తాజాగా ఎయిర్ క్రాఫ్ట్ కు కేంద్రం, వాయిసేన గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో ఆదిలాబాద్ జిల్లా వాసుల కల నెరవేరే సమయం ఆసన్నమైంది.విమానాశ్రయం ఏర్పాటుకోసం ఇప్పటికే ఆదిలాబాద్ శివారులో 369 ఎకరాలు విమానాశ్రయ భూములు ఉన్నాయి. వీటితో పాటు ఎయిర్ స్ట్రిప్ నిర్మాణానికి ఆదిలాబాద్ శివారులోని ఖానాపూర్‌లో 481.16 ఎకరాల పట్టా భూములు, 50 ఎకరాల అసైన్డ్ భూములు, అనుకుంటలో 535.38 ఎకరాల పట్టా భూములు, 34.04 ఎకరాల అసైన్డ్ భూములు, తంతోలిలో 261.27 ఎకరాల పట్టా భూములు, 5.02 ఎకరాల అసైన్డ్ భూములు కేటాయించాలన్న ప్రతిపాదనలు ఉన్నాయి. మొత్తంగా 1590 ఎకరాల్లో విమానశ్రయాన్ని నిర్మాణం చేయాలని అధికారులు 2019 లోనే కేంద్రానికి రిపోర్ట్ పంపించారు. విద్యుత్, నీరు, రోడ్లు, భవనాల కోసం 40 కోట్ల నిధులు అవసరమవుతాయని అధికారులు అంచనా వేశారు. 2019కి ముందు నుండే ఈ ప్రాంతంలో బహుళ అంతస్తుల భవనాల నిర్మాణానికి అనుమతులు నిలిపేశారు. ఎయిర్‌ఫోర్స్ విభాగం అధికారులు కూడా ఇప్పటికే 12 సార్లు పరిశీలించి, సంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లాలో విమానాశ్రయం నెలకొల్పితే ఉత్తర తెలంగాణలోని ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్ జిల్లాలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని.. అంతర్జాతీయ స్థాయిలో ఈ మూడు జిల్లాలకు గుర్తింపు వస్తుందని.. ఉత్తర భారతంతో తెలంగాణకు రాకపోకలు పెరిగి వ్యాపారంతో పాటు ఉన్నతాధికారులు, జాతీయ నాయకుల తాకిడి పెరుగుతుందని అంతా కోరుకుంటున్నారు.ఇటీవల ఎంపీ నగేశ్ ఇటీవల పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడిని కలిసి వినతి పత్రం అందించడం.. అటు రాష్ట్ర ప్రభుత్వం తరుపున సీఎం రేవంత్ రెడ్డి కేంద్రాన్ని పలు మార్లు ఆదిలాబాద్ ఎయిర్ పోర్ట్ కు అనుమతులు ఇవ్వాలంటూ కోరడం.. శాసన సభలో ఆదిలాబాద్ విమానశ్రయ అంశాన్ని లేవనెత్తడం జరిగాయి. ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ సైతం ఆదిలాబాద్ అభివృద్ధికి, విమానాశ్రయ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం కలిసిరావాలని కోరడం.. అందరూ ఆశించినట్టుగానే కేంద్రం నుండి ఆదిలాబాద్ విమానాశ్రయ ఏర్పాటుపై సానుకూల ప్రకటన రావడంతో అన్నీ అనుకున్నవి అనుకున్నట్టుగా జరిగితే త్వరలోనే ఆదిలాబాద్ ఎయిర్ పోర్ట్ ఆశలు నెరవేరినట్టే.అటు మామునూర్ ఇటు ఆదిలాబాద్ విమానాశ్రయాన్ని ఏకకాలంలో తీసుకొచ్చిన ఘనత మాదేనంటూ మంత్రి కోమటరెడ్డి ప్రకటించడం జిల్లా కాంగ్రెస్ నేతల్లో ఉత్సహాన్ని నింపింది. మరో వైపు బీజేపీ సైతం ఆదిలాబాద్ పౌర విమానయానానికి, ఎయిర్ ఫోర్స్ విమానాల రాకపోకలకు అనుగుణంగా ఒక జాయింట్ యూజర్ ఎయిర్‌ఫీల్డ్?గా అభివృద్ధి చేయాలని వాయుసేన సూచించిదంటూ సంబరాలకు సిద్ధమైంది. ఏదేమై నా అడవుల జిల్లా ఆదిలాబాద్ లో పౌర విమానాల రాకపో కలకు అనువుగా రన్‌వే పునర్నిర్మాణం చేయడంతో పాటు, పౌర టర్మినల్ ఏర్పాటు, ఎయిర్?క్రాఫ్ట్ ఎప్రాన్? వంటి ఇతర మౌలిక వసతులను అభివృద్ధి చేయడం వంటి పనులు పట్టాలె క్కితే.. ఆకాశంలో విహరించే భాగ్యం అడవుల జిల్లా ప్రజలకు దక్కినట్టు. కేంద్రం అదనపు అనుమతులతో శిక్షణ సంస్థ కూడా ఏర్పాటైతే ఆదిలాబాద్ కు పూర్వ వైభవం రావడం ఖాయం.

# ఆ జిల్లా ప్రజలకు శుభవార్త.. తీగల మార్గానికి రంగం సిద్ధం..

హైదరాబాద్: ఖిల్లా పై రోప్ వే ప్రాజెక్టు కోసం జిల్లా యంత్రాంగం రూ. 29 కోట్లు మంజూరు చేసింది. ఇందులో రెండు అంతస్తుల బేస్ స్టేషన్, 275 మీటర్ల తీగ, 5 క్యాబిన్లు ఏర్పాటు చేస్తారు. సీఆర్ఎస్‌పీఎల్ సంస్థ ప్రాథమిక పనులు పూర్తి చేసింది. ఈ ప్రాజెక్టు ఖమ్మం పర్యాటక రంగానికి ప్రాధాన్యతను ఇచ్చే అవకాశం ఉంది కాబట్టి పకడ్బందీగా చర్యలు తీసుకుంటున్నారు. దీనికి సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.ఖమ్మం నగరంలోని ఖిల్లా పై రోప్ వే ప్రాజెక్టు.. ఇటీవలే నూతనంగా ప్రకటించబడింది. ఈ ప్రాజెక్టు కోసం.. జిల్లా యంత్రాంగం రూ. 29 కోట్లు మంజూరు చేసింది. తెలంగాణ టూరిజం కార్పొరేషన్ ఇంజినీరింగ్ విభాగం ఖర్చుల అంచనాలను సిద్ధం చేసింది. ఇందులో ఖిల్లాపై రోప్ వే వ్యవస్థను ఏర్పాటు చేయడం ప్రధానంగా ఉంది. ఈ ప్రాజెక్టుకు సంబంధించి.. కోల్‌కతా కు చెందిన సీఆర్ఎస్‌పీఎల్ సంస్థ దాని నిర్మాణ బాధ్యతను స్వీకరించింది. సంస్థ సిబ్బంది ఇప్పటికే నిర్మాణానికి అవసరమైన ప్రాథమిక పనులను పూర్తిచేసి.. పూర్తి స్థాయిలో నిర్మాణం కోసం ముందుకు సాగారు.ప్రాజెక్టు నిర్మాణం క్రమంలో.. ఖిల్లా మెట్ల మార్గం కుడి వైపున రెండు అంతస్తుల బేస్ స్టేషన్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. ఖిల్లా పైన మరో స్టేషన్‌ను కూడా నిర్మించనున్నారు. ఈ రోప్ వేలో 200 నుంచి 250 మంది బరువును తట్టుకునే సామర్థ్యమున్న 275 మీటర్ల తీగలను ఏర్పాటు చేయనున్నారు. ఇందులో 6 గురు కూర్చునే స్థలంతో కూడిన 5 క్యాబిన్లు ఉంటాయి. ఇక్కడ.. 125, 250, 25 కిలో వాట్ల సామర్థ్యంతో నడిచే జనరేటర్లు కూడా వాడుకలో ఉంటాయి. రోప్ క్యాబిన్ల విద్యుత్ లోపం లేదా సాంకేతిక కారణాలతో ఆగిపోతే.. అవసరమైన రక్షణ వ్యవస్థను ఏర్పాటు చేయడం కోసం అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రాజెక్టు మొత్తం వ్యవస్థకు 415 వాట్ల త్రీఫేజ్ విద్యుత్తు అవసరం అవుతుంది. ఇప్పటికే దేశంలో 20 రోప్ వే యూనిట్లను నిర్మించిన ఈ సంస్థ, తెలంగాణలో రెండో ప్రాజెక్టుగా ఖిల్లా ప్రాంతం పై ఈ రోప్ వేను నిర్మించనుంది.ఇప్పటికే ప్రాథమిక నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. ఖిల్లా ప్రాంతాన్ని శుభ్రపరిచేందుకు.. కొత్త స్టేషన్లు, స్తంభాల నిర్మాణం కోసం కనీసం మూడు నెలల సమయం అవసరం అని నిర్మాణ సంస్థ ప్రతినిధి పేర్కొన్నారు. అయితే.. గతంలో ఖమ్మం జిల్లాలో చేపట్టిన పర్యాటక ప్రాజెక్టులు తాత్కాలికంగా మాత్రమే విజయం సాధించాయి. ఉదాహరణకు.. లకారం ట్యాంక్‌బండ్‌పై మొదలైన పర్యాటక ఆకర్షణలు కొన్ని సంవత్సరాలపాటు నడిచాయి. కానీ అవి ప్రస్తుతం లేకుండా పోయాయి. ఇలాంటి ప్రాజెక్టులు ప్రారంభించినప్పటికీ.. అందులోని అభివృద్ధి శాశ్వతంగా నిలిచిపోలేదు. ఖిల్లాపై గతంలో పలు సౌకర్యాలను ఏర్పాటు చేసారు. కానీ కొన్నాళ్లకే అవి నిలబడలేదు.ఇటువంటి అనుభవాలను దృష్టిలో ఉంచుకొని.. ప్రస్తుత రోప్ వే ప్రాజెక్టు అభివృద్ధి కోసం పకడ్బందీ చర్యలు తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ప్రజా ధనంతో నిర్మించిన ఈ ప్రాజెక్టుల భవిష్యత్తును కాపాడుకునే చర్యలు అవసరం అవుతాయి. పర్యాటక ప్రాజెక్టులకు పెట్టుబడులు అందించడమే కాకుండా.. వాటి నిర్వహణకు సంబంధించి సమర్థత కూడా అవసరం.

రక్షణకు అవసరమైన చర్యలు: గతంలో.. పర్యాటక ప్రాజెక్టుల




కోసం ఏర్పాటు చేసిన పరికరాలు, షెడ్లు, క్యాఫటేరి యాలు, ఫుడ్ ఫెస్టివల్స్ వంటి సౌకర్యాలు చాలా వరకు లేకుండా పోయాయి. ఇటీవల జాఫర్ బావి వద్ద ఏర్పాటు చేసిన లైట్లు సైతం మిగలలేదు. వాటి సంరక్షణ మీద మరింత దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది.ప్రజా ధనంతో నిర్మించిన ఈ ప్రాజెక్టులను సురక్షితంగా ఉంచడమే కాకుండా, పర్యాటకులకు మరింత ఆకర్షణీయమైన అనుభవాన్ని అందించేందుకు అవసరమైన సాంకేతిక, వ్యూహాత్మక చర్యలు తీసుకోవాలని పర్యాటక రంగ నిపుణులు సూచిస్తున్నారు. ఖిల్లా రోప్ వే ప్రాజెక్టు.. ఖమ్మం జిల్లా పర్యాటక రంగాన్ని మరో మెట్టు ఎక్కించడానికి కారణం అవుతుందని నిపుణులు ఆశిస్తున్నారు. సరైన నిర్వహణ, సంరక్షణతో.. ఈ ప్రాజెక్టు ఖమ్మం నగరానికి అత్యంత ముఖ్యమైన పర్యాటక ఆకర్షణగా మారవచ్చు.

# ఏపీలో రెండు కొత్త రైలు మార్గాలు.. ఈ రూట్‌లోనే, అమరావతికి కనెక్ట్ చేసేలా మరో లైన్

అమరావతి : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రంలో రైల్వే ప్రాజెక్టుల భూసేకరణ, కొత్త రైలు మార్గాల నిర్మాణంపై ఫోకస్ పెట్టారు. ఈ ప్రాజెక్టులకు సంబంధించి సమన్వయం కోసమని టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేశారు. ముఖ్యంగా చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో పనులపై సమీక్ష చేశారు. ఈ మేరకు కలెక్టర్లు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. డబ్లింగ్, కొత్త లైన్ల నిర్మాణంపై కలెక్టర్లు ముఖ్యమంత్రికి వివరించారు. ఈ మేరకు ఆయా లైన్లకు భూ సేకరణ జరుగుతోంది.ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం వచ్చాక ముఖ్యమంత్రి చంద్రబాబు రైల్వే ప్రాజెక్టులపై దృష్టి పెట్టారు. భూసేకరణ, కొత్త రైలు మార్గాల నిర్మాణం వేగవంతం చేయాలని నిర్ణయించారు. ఈ మేరకు రైల్వే, రెవెన్యూ, ఆర్ అండ్ బీ శాఖల అధికారులతో టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేశారు. ముఖ్యంగా తిరుపతి, చిత్తూరు జిల్లాల కలెక్టర్లు రైల్వే ప్రాజెక్టుల డీపీఆర్‌లను ముఖ్యమంత్రికి వివరించారు. రేణిగుంట రైల్వే స్టేషన్‌కు బైపాస్, తిరుపతి-బెంగళూరు రైలు మార్గం డబ్లింగ్, గూడూరు-రేణిగుంట మూడో లైన్ నిర్మాణం, ఏర్పేడు-పూడి కొత్త రైలు మార్గం వంటి పనుల్లో వేగం పెంచనున్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరిగిన సదస్సులో తిరుపతి, చిత్తూరు కలెక్టర్లు వెంకటేశ్వర్, సుమిత్‌కుమార్ పాల్గొన్నారు. వారు ప్రాజెక్టుల డీపీఆర్‌లను వివరించారు. ప్రాజెక్టుల్లో కదలిక రాగా.. కలెక్టర్లు డబ్లింగ్, కొత్త రైల్వే లైన్ల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేశారు. రైల్వే ప్రాజెక్టుల పనుల్ని వేగవంతం చేసేందుకు.. అలాగే ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం కోసం టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేశారు. చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు,



తిరుపతి ఎంపీ గురుమూర్తి చొరవ తీసుకుంటే పనులు త్వరగా పూర్తవుతాయని భావిస్తున్నారు.రేణిగుంట రైల్వే స్టేషన్‌కు రైల్వే బైపాస్ మంజూరై ఏడేళ్లు అవుతున్నా సరే భూసేకరణ సమస్యలతో పనుల్లో జాప్యం కనిపిస్తోంది. 51 కుటుంబాలకు పరిహారం ఇచ్చినా వారు అక్కడ నుంచి ఖాళీ చేయలేదు. తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ రూ.14 కోట్ల పరిహారం విడుదల చేయించి ఆరు నెలల్లో సమస్యను పరిష్కరించారు.. దీంతో ఇప్పుడు అక్కడ పనులు జరుగుతున్నాయి. తిరుపతి-బెంగళూరు మార్గంలో వెళ్లే రైళ్ల నిరీక్షణ సమయం ఎక్కువైంది. కాట్పాడి, కుప్పం వరకు ఒకే లైన్ ఉండమే కారణ.. అందుకే ఈ లైన్‌ను డబ్లింగ్ చేయాలని చిత్తూరు కలెక్టర్ సుమిత్‌కుమార్ ముఖ్యమంత్రి చంద్రబాబుకు వివరించారు. కుప్పం మీదుగా బంగారుపేట-జోలార్‌పేట మధ్య మూడు, నాలుగు లైన్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరారు. తిరుపతి-కాట్పాడి మధ్య డబ్లింగ్‌కు ఆమోదం రాగా.. భూసేకరణ వేగంగా చేస్తామని కలెక్టర్ తెలిపారు.అంతేకాదు రాష్ట్రంలో కీలకమైన గూడూరు-రేణిగుంట రైల్వే లైన్ అమరావతికి కనెక్ట్‌గా ఉంటుంది. అయితే ఈ మార్గంలో మూడో లైన్ నిర్మించాలని ప్రతిపాదనలు వచ్చాయి.. చాలా కాలంగా ప్రయత్నాలు జరుగుతున్నాయి. చివరికి ప్రధానమంత్రి గతిశక్తి కార్యక్రమంలో భాగంగా రూ.884 కోట్లతో 83.17 కి.మీ. మేర లైన్ ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు 90.38 ఎకరాల భూమి అవసరం కాగా.. దీని కోసం తిరుపతి జేసీ శుభం భన్సల్‌ను కాంపిటెంట్ అథారిటీగా నియమించారు. త్వరలోనే భూములపై సర్వే చేసి.. నిర్వాసితులకు పరిహారం వివరాలు తెలియజేస్తారు. రైల్వేశాఖ ఈ పనులను మూడేళ్లలో పూర్తి చేయాలని టార్గెట్‌గా పెట్టుకున్నారు.రేణిగుంట రైల్వే జంక్షన్‌పై ఏర్పేడు-పూడి మధ్య కొత్త రైలు మార్గం ఒత్తిడిని తగ్గిస్తుందని భావిస్తున్నారు. ఈ మార్గం 25.36 కి.మీ. మేర ఉంటుంది.. దీనికి సంబంధించిన సర్వే పనులు జరుగుతున్నాయి. త్వరలోనే పరిహారంపై ప్రకటన వస్తుందంటున్నారు. అలాగే నడికుడి-శ్రీకాళహస్తి మార్గంలో భూసేకరణకు రూ.20 కోట్లు విడుదల చేయగా.. మిగతా డబ్బులు కూడా ఇస్తే పనులు వేగవంతం చేయొచ్చంటున్నారు అధికారులు.

# సముద్రంలో కాస్త తేడాగా కనిపించిన నౌక.. నేవీ అధికారులు వెళ్లి చెక్ చేయగా..



న్యూఢిల్లీ : పశ్చిమ హిందూ మహాసముద్రంలో ఓ నౌక అనుమానాస్పదంగా కనిపించింది..దీంతో వెంటనే.. భారత నావికాదళం రంగంలోకి దిగింది.. అసలేం జరుగుతోంది.. ఆ నౌకలో ఏమున్నాయ్.. ఎవరు ప్రయాణిస్తున్నారు.. ఇవన్నీ తెలుసుకునేందుకు భారత నావికాదళానికి చెందిన ఫ్రంట్‌లైన్ ఫ్రిగేట్ ×చీూ తర్కాష్ కమాండోలు ఆపరేషన్‌ను ప్రారంభించాయి.. నౌకను ఆధీనంలోకి తీసుకోని తనిఖీ చేయగా.. భారీగా డ్రగ్స్ పట్టుబడటంతోపాటు.. దిమ్మతిరిగే వాస్తవాలు వెలుగులోకి వచ్చాయి.. భారత నావికాదళానికి చెందిన ఫ్రంట్‌లైన్ ఫ్రిగేట్ %×చీూ% తర్కాష్ పశ్చిమ హిందూ మహాసముద్రంలో 2,500 కిలోలకు పైగా మాదకద్రవ్యాలను స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు బుధవారం తెలిపారు. మార్చి 31న కొన్ని నౌకల అనుమానాస్పద కదలికలపై నావికాదళానికి సమాచారం అందిన తర్వాత మాదకద్రవ్యాలను స్వాధీనం చేసుకునేందుకు ఆపరేషన్ ప్రారంభించినట్లు వారు తెలిపారు. సమీపంలోని అన్ని అనుమానాస్పద నౌకలను క్రమపద్ధతిలో తనిఖీలు చేశారు. ూ8× మెరైన్ నిఘా విమానం, ముంబైలోని మారిటైమ్ ఆపరేషన్స్ సెంటర్‌తో సమన్వయంతో చేసిన ప్రయత్నాల కారణంగా.. ×చీూ తార్కాష్ ఒక అనుమానిత నౌకను అడ్డుకుని తనిఖీలు చేపట్టగా.. ఈ గుట్టు బటయపడినట్లు నేవీ ప్రతినిధి తెలిపారు. అదనంగా, అనుమానాస్పద నౌక కార్యకలాపాలను పర్యవేక్షించడానికి, ఆ ప్రాంతంలో కార్యకలాపాలు నిర్వహిస్తున్న ఇతర నౌకలను గుర్తించడానికి ఓడ తన సమగ్ర హెలికాప్టర్‌ను ప్రయోగించిందని ఆయన చెప్పారు. 2,500 కిలోల మాదకద్రవ్యాలను భారత నావికాదళం స్వాధీనం చేసుకుంది.. మార్చి 31న కొన్ని నౌకల అనుమానాస్పద కదలికలపై నావికాదళానికి సమాచారం అందిన తర్వాత మాదకద్రవ్యాలను స్వాధీనం చేసుకునేందుకు ఆపరేషన్ ప్రారంభించినట్లు అధికారులు తెలిపారు.మెరైన్ కమాండోలతో కలిసి ఒక స్పెషలిస్ట్ బోర్డింగ్ బృందం అనుమానిత నౌకలోకి ప్రవేశించి, క్షుణ్ణంగా తనిఖీ చేసి, వివిధ సీలు చేసిన ప్యాకెట్లను కనుగొన్నట్లు అధికారి తెలిపారు. తదుపరి సోదాలు, విచారణలో నౌకలోని వివిధ కార్గో హెూల్డ్‌లు, కంపార్ట్‌మెంట్లలో నిల్వ చేయబడిన 2,500 కిలోలకు పైగా మాదకద్రవ్యాలు (2,386 కిలోల హషీష్, 121 కిలోల హెరాయిన్‌తో సహా) బయటపడినట్లు ఆయన చెప్పారు.సముద్ర భద్రతా కార్యకలాపాల కోసం పశ్చిమ హిందూ మహాసముద్రంలో ఈ ఏడాది జనవరిలో ఐఎన్ఎస్ తర్కాష్‌ను మోహరించిన సంగతి తెలిసిందే. ఇటీవల సముద్రంలో భారత నావికా దళం, తీర భద్రతా దళాలు డ్రగ్స్‌పై జరిపిన దాడుల్లో ఇది తాజాదని అధికారులు తెలిపారు.

# ఆ రాష్ట్రంలో మహిళల కోసం అద్భుతమైన స్కీమ్.. ఏడాదికి రూ.10 వేలు!



న్యూఢిల్లీ : స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దేశంలో మహిళల కోసం అనేక అద్భుతమైన పథకాలను అమలు చేస్తున్నాయి. ఈ పథకాల ద్వారా ప్రభుత్వం మహిళలకు సామాజికంగా, ఆర్థికంగా సాధికారత కల్పించాలని కోరుకుంటుంది. దీనికి సంబంధించి గత సంవత్సరం ఒడిశా ప్రభుత్వం చాలా అద్భుతమైన పథకాన్ని ప్రారంభించింది. ఈ పథకం పేరు సుభద్ర యోజన. ఈ పథకం కింద ఒడిశా ప్రభుత్వం ప్రతి సంవత్సరం రెండు విడతలుగా రాష్ట్ర మహిళలకు రూ. 10 వేల ఆర్థిక సహాయం అందిస్తోంది.ప్రతి విడత కింద మహిళల ఖాతాలకు రూ. 5,000 చొప్పున అందిస్తోంది. సుభద్ర యోజన ఒడిశా రాష్ట్రంలో చాలా ప్రజాదరణ పొందిన పథకం. మీరు కూడా సుభద్ర పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలనుకుంటే, ప్రభుత్వం ఏ మహిళలకు సుభద్ర పథకం ప్రయోజనాన్ని అందిస్తుందో తెలుసుకోవాలి? ఈ పథకం గురించి పూర్తిగా తెలుసుకుందాం.మీరు సుభద్ర యోజనను సద్వినియోగం చేసుకోవాలనుకుంటే మీ వయస్సు 21 నుండి 60 సంవత్సరాల మధ్య ఉండాలి. మీ వయస్సు 21 సంవత్సరాల కంటే తక్కువ లేదా 60 సంవత్సరాల కంటే ఎక్కువ ఉంటే మీరు ఈ పథకం ప్రయోజనాన్ని పొందలేరు. ఈ పథకం ఒడిశా రాష్ట్రంలో ప్రారంభించారు కాబట్టి ఒడిశా రాష్ట్ర మహిళలు మాత్రమే ఈ పథకంలో దరఖాస్తు చేసుకోవచ్చు. ఇతర రాష్ట్రాల మహిళలు ఈ పథకం ప్రయోజనం పొందలేరు.

# ఏపీలో సీనియర్ సిటిజన్లకు కొత్త పథకం.. ఒక్కొక్కరికి రూ.5లక్షలు ఉచితంగానే, దరఖాస్తు చేస్కోండి



అమరావతి : ఏపీ ప్రభుత్వం రాష్ట్రంలో సీనియర్ సిటిజన్ల కోసం మరో పథకాన్ని అమలు చేస్తోంది. రాష్ట్రంలో 70 ఏళ్లు దాటిన వయో వృద్ధులకు రూ.5 లక్షల బీమా రక్షణ కల్పిస్తోంది. ఈ మేరకు ఆరోగ్యశాఖ స్పెషల్ సీఎస్ ఎం.టి.కృష్ణబాబు బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రధానమంత్రి జన్ ఆరోగ్య యోజన పథకం కింద దీనిని అమలు చేస్తారు. ఆధార్ కార్డుల్లో 70 ఏళ్లు పైబడి ఉన్న వారికి ఈ పథకం కింద ఉచిత వైద్యం అందిస్తారు. అర్హత కలిగిన సీనియర్ సిటిజన్లకు జిల్లాల్లో ప్రత్యేక కార్డులు అందిస్తారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.. మరో కొత్త పథకాన్ని ప్రారంభిస్తోంది. డెబ్బై ఏళ్లు దాటిన వయో వృద్ధులకు రూ.5 లక్షల బీమా కల్పించనుంది.. ప్రధానమంత్రి జన్ ఆరోగ్య యోజన (పీఎంజేఏవై) పథకం కింద అమలు చేస్తారు. కేంద్రం వృద్ధుల ఆరోగ్య సంరక్షణలో భాగంగా ఈ పథకం రాష్ట్రంలో కూడా అమల్లోకి తీసుకొచ్చింది. ఈ మేరకు ఆరోగ్యశాఖ స్పెషల్ సీఎస్ ఎం.టి.కృష్ణబాబు ఉత్తర్వులు జారీ చేశారు. 70 ఏళ్లు పైబడిన వారికి ఈ పథకం వర్తిస్తుంది. సామాజిక, ఆర్థిక పరిస్థితులతో సంబంధం లేకుండా ఈ పథకం అందుబాటులో ఉంటుంది. ఈ పథకం ద్వారా 70 ఏళ్లు పైబడిన వారికి రూ.5 లక్షల వరకు ఉచిత బీమా సౌకర్యం లభిస్తుంది.ాష్ట్రంలో దారిద్ర్య రేఖకు దిగువన ఉన్నవారికి ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్టు ద్వారా రూ.25 లక్షల వరకు ఆరోగ్య బీమా అందుతోంది. ఇప్పుడు 'పీఎంజేఏవై వయో వందన' అమల్లోకి వస్తే.. దారిద్ర్య రేఖకు ఎగువన ఉన్నవారు కూడా రూ.5 లక్షల వరకు ఉచిత బీమా పొందే అవకాశం ఉంటుంది. అలాగే దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న 70 ఏళ్ల వయస్సు పైబడిన వారికి రాష్ట్ర ప్రభుత్వం అందించే ఉచిత వైద్యానికి కేంద్రం నుంచి అదనపు నిధులు వస్తాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల బీమా పథకాల్లో ఉన్నవారు ఏ పథకంలో కొనసాగాలనే దానిపై నిర్ణయం తీసుకోవాలి. వన్ టైమ్ ఆప్షన్ ద్వారా ఈ పథకం కింద చేరేందుకు అవకాశాన్ని కల్పిస్తారు. అంటే ఒకసారి ఎంపిక చేసుకుంటే.. ఆ పథకంలోనే కొనసాగాలి. ప్రైవేటు బీమా పథకాలు, ఎంప్లాయీస్ స్టేట్ ఇన్సూరెన్స్ స్కీమ్ పరిధిలో ఉన్నవారు కూడా పీఎంజేఏవై కింద అదనపు ప్రయోజనం పొందవచ్చు.ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ ఒక ప్రత్యేక యాప్‌ను తీసుకువస్తుంది. దీని ద్వారా 70 ఏళ్లు పైబడిన వారు ఎప్పుడైనా సభ్యులుగా చేరవచ్చు. దరఖాస్తు చేసుకున్న వారికి జిల్లాల వారీగా కొత్త కార్డులు ఇస్తారు. ఈ పథకం ద్వారా వృద్ధాప్యంలో వైద్య ఖర్చుల గురించి ఇబ్బంది పడకుండా ఉండొచ్చు. ఇది పేద, మధ్య తరగతి ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ప్రభుత్వం భావిస్తోంది. అర్హత ఉన్నవారు దరఖాస్తు చేసుకోవచ్చు.

**ఎన్టీఏ పరీక్షల నిర్వహణకు కమిటీలు**

మరోవైపు ఏపీ ప్రభుత్వం ఎన్టీఏ ఆధ్వర్యంలో జరిగే నీట్, ఇతర పరీక్షలను పారదర్శకంగా నిర్వహించేందుకు రాష్ట్ర, జిల్లా స్థాయుల్లో కమిటీలను ఏర్పాటు చేసింది. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఎన్టీఏ పరీక్షల్లో సంస్కరణల కోసం ఇస్రో మాజీ ఛైర్మన్ కె.రాధాకృష్ణన్ కమిటీ చేసిన సిఫార్సు మేరకు ఈ కమిటీలను నియమించారు. 'రాష్ట్ర కమిటీలో ఉన్నత విద్యాశాఖ కార్యదర్శి ఛైర్మన్‌గా, ఉన్నత విద్యామండలి ఛైర్మన్, సాంకేతిక విద్యాశాఖ, కళాశాల విద్యాశాఖ డైరెక్టర్లు, ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం వీసీ, శాంతి, భద్రతల అదనపు డైరెక్టర్ జనరల్, ఎన్ఐసీ అధికారి, ఎస్ఐబీ అధికారులు సభ్యులుగా ఉంటారు' అని తెలిపారు. జిల్లా స్థాయిలో జిల్లా మేజిస్ట్రేట్ ఛైర్మన్‌గా మరో ఐదుగురు సభ్యులతో కమిటీలను ఏర్పాటు చేశారు.

# ఏపీలో విద్యార్థులకు శుభవార్త.. నచ్చిన కార్పొరేట్ కాలేజీల్లో ఉచితంగా చదువుకోవచ్చు



అమరావతి : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది.. కొత్త పథకాన్ని అమలు చేయడానికి సిద్ధమైంది.ముస్లిం విద్యార్థులకు కార్పొరేట్ కళాశాలల్లో ఇంటర్మీడియట్ తో పాటు జేఈఈ, నీట్ కు ఉచిత శిక్షణ ఇచ్చే పథకాన్ని అమలు చేయనుంది. ముందుగా టాలెంట్ టెస్ట్ ద్వారా ఎంపిక చేసిన విద్యార్థులకు ఉచితంగా విద్యను అందిస్తారు. అలాగే వక్ఫ్ భూములను అభివృద్ధి చేసేందుకు డెవలపర్లను ఆహ్వానించారు.. వాణిజ్య ప్రయోజనాలకు వక్ఫ్ భూములను ఉయోగిస్తారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ముస్లిం విద్యార్థులకు తీపికబురు చెప్పింది. . వారి కోసం ఒక కొత్త పథకాన్ని తీసుకురానుంది. ఈ మేరకు ముస్లిం విద్యార్థులు కార్పొరేట్ కాలేజీల్లో ఇంటర్మీడియట్‌తో పాటుగా జేఈఈ, నీట్ కోచింగ్ ఉచితంగా చదువుకుంటారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచే ఈ పథకం అమలు చేయనున్నరు. ఆంధ్రప్రదేశ్ వక్ఫ్ బోర్డు ఛైర్మన్ అబ్దుల్ అజీజ్ అధ్యక్షతన విజయవాడలో జరిగిన సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు ఆ పథకం వివరాలు ఇలా ఉన్నాయి.రాష్ట్రవ్యాప్తంగా ఈ ఏడాది పదో తరగతి పాసైన విద్యార్థులకు ఒక టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. అందులో మంచి మార్కులు వచ్చిన విద్యార్థులను ఎంపిక చేసి.. వారికి నచ్చిన కార్పొరేట్ కాలేజీలో ఇంటర్మీడియట్ చదివే అవకాశం కల్పిస్తారు. వారికి జేఈఈ, నీట్ కోచింగ్ కూడా ఉచితంగా ఇస్తారు.. ఆ ఖర్చు మొత్తాన్ని వక్ఫ్ బోర్డు భరిస్తుంది. దీనికి సంబంధించి కాలేజీల యాజమాన్యాలతో ఇప్పటికే అధికారులు మాట్లాడారు. ఈ పథకాన్ని వచ్చే విద్యా సంవత్సరం నుంచి ప్రారంభిస్తారు.. పూర్తి వివరాలను త్వరలోనే వెల్లడించనున్నారు. ముస్లిం విద్యార్థులకు ఇది మంచి అవకాశం అని చెప్పాలి.. జస్ట్ ప్రభుత్వం నిర్వహించే టాలెంట్ టెస్ట్‌లో మంచి మార్కులు తెచ్చుకుంటే చాలు.. కార్పొరేటర్ కాలేజీల్లో ఉచితంగా చదువుకునే అవకాశం లభిస్తుంది.మరోవైపు డైరెక్ట్ మేనేజ్‌మెంట్‌లో ఉన్న 933 ఎకరాల వక్ఫ్ భూములను మూడేళ్ల పాటు లీజుకు ఇవ్వనున్నట్లు వక్ఫ్ బోర్డు ఛైర్మన్ అబ్దుల్ అజీజ్ తెలిపారు. రాష్ట్రంలో వ్యాపారానికి ఉపయోగపడే వక్ఫ్ భూములను అభివృద్ధి చేస్తారని.. దీని కోసం జాతీయ, అంతర్జాతీయ స్థాయి డెవలపర్లను ఆహ్వానిస్తున్నామన్నారు. పారిశ్రామికవేత్తలు కూడా ఈ భూములను అభివృద్ధి చేయొచ్చని.. ఈ భూముల్లో సోలార్ పవర్ ప్రాజెక్టులు, పరిశ్రమలు, వాణిజ్య సముదాయాలు, విద్యాసంస్థలు, ఆసుపత్రులు వంటివి కట్టే అవకాశం ఉందన్నారు. కొన్ని మేనేజ్‌మెంట్ కమిటీలను, ముతవల్లీలను నియమించారని.. వక్ఫ్ ఆస్తుల అద్దెలను మార్చడానికి ఒక కమిటీని కూడా ఏర్పాటు చేశారని.. దీని పేరు రెంటు రివ్యూ కమిటీ అన్నారు.

# క్షణక్షణం.. భయం భయం..! చీకటి పడితే చాలు.. ఆ ప్రాంతం భీకర శబ్దాలు..




అమరావతి : తిరుపతి ఎస్‌వి యూనివర్సిటీని చిరుతల భయం ఇప్పట్లో వీడేలా లేదు. యూనివర్సిటీ సిబ్బందిని, విద్యార్థులను చిరుతల సంచారం వెన్నులో వణుకు పుట్టిస్తోంది. యూనివర్సిటీ ప్రాంతాన్ని చుట్టేస్తున్న చిరుతలు ఎక్కడపడితే అక్కడ తరచూ కంటపడుతూనే ఉన్నాయి. ఒకవైపు ఆపరేషన్ చిరుత చేపట్టినా ఫారెస్ట్ యంత్రాంగం సక్సెస్ కాకపోగా.. దడ పుట్టిస్తున్న చిరుతల సంచారం మాత్రం కంటి మీద కునుకులేకుండా చేస్తోంది. చీకటి పడితే చాలు చిరుతల గాండ్రింపుల శబ్దం కలవరపెడుతుండగా.. శేషాచలం అటవీ ప్రాంతం నుంచి వర్సిటీ ప్రాంతానికి చేరుకుంటున్న చిరుతలు.. కుక్కలు, జింకలను చంపుతున్నాయి. దీంతో అలిపిరి సమీపంలోనే ఉన్న ఎస్వీ యూనివర్సిటీలో చిరుతల భయం వెంటాడుతోంది.గత కొన్ని నెలలుగా ఈ సమస్య ఆందోళన కలిగిస్తుండటం చూస్తే చిరుతలు వర్సిటీ ప్రాంతంలోనే తిష్ట వేసినట్లుగా పరిస్థితి మారిపోయింది. రోజూ విద్యార్థులు, ఉద్యోగుల కంటపడుతున్న చిరుతలు తమ వేటను కొనసాగిస్తున్నాయి. ఈజీగానే ఆహారం, దాహం తీర్చుకునే వసతి ఉన్న యూనివర్సిటీ ప్రాంతాన్ని విడిచి వెళ్లేది లేదన్నట్లు చిరుతల సంచారం కొనసాగుతోంది. ప్రస్తుతం ప్రాంతంలో ఉన్న జింకలు, కుక్కలను ఆహారంగా తీసుకునేందుకు చిరుతల సంచారం యదేక్షగా కొనసాగుతోంది. ఈ మధ్యనే యూనివర్సిటీ లైబ్రరీ వెనుక చెట్టుపై కుక్క కళేబరాన్ని గుర్తించారు విద్యార్థులు. నాలుగు రోజుల క్రితం వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్ సమీపంలోనే చిరుత గంటకు పైగా తిష్ట వేసింది. ముళ్లపొదల్లో సేద తీరిన చిరుతను గుర్తించిన విద్యార్థులు అతి కష్టం మీద ఫారెస్ట్ సిబ్బందితో కలిసి తరిమికొట్టారు. రాత్రి 8 గంటల సమయంలో చిరుతను గుర్తించిన వర్సిటీ విద్యార్థులు ఫారెస్ట్ అధికారులకు సమాచారం ఇచ్చి చిరుతను తరిమేందుకు అటవీశాఖ సిబ్బందితో కలిసి విశ్వ ప్రయత్నమే చేయాల్సి వచ్చింది. దాదాపు గంటకుపైగా అక్కడే ఉన్న చిరుతను ఎట్టకేలకు అక్కడి నుంచి తరిమేయడంతో ఊపిరి పీల్చుకున్నారు.ఇక నిన్న రాత్రి మరోసారి చిరుత సంచారం కలకలం రేపింది. ఇంజినీరింగ్ కాలేజ్ సమీపంలో చిరుత జింకను చంపినట్లు గుర్తించిన వర్సిటీ అధికారులు ఫారెస్ట్ సిబ్బందికి సమాచారం ఇచ్చారు. ఘటనా స్థలానికి చేరుకొని చిరుత సంచారాన్ని పరిశీలించిన అటవీ శాఖ సిబ్బంది అప్రమత్తం చేసింది. ఎస్వీయూలోని సెంట్రల్ లైబ్రరీ, వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్, ఇంజనీరింగ్ కాలేజ్ పరిసరాల్లోనే చిరుతలు తరచూ కనిపిస్తున్నట్లు విద్యార్థులు వాపోతున్న పరిస్థితి నెలకొంది. గత కొన్ని రోజుల వ్యవధిలోనే చిరుతలు రెండు జింకలను చంపడంతో ఆందోళన వ్యక్తం అవుతోంది. దీంతో వర్సిటీని చిరుతల భయం వీడేది ఇంకెప్పుడన్న విద్యార్థుల ప్రశ్నకు మాత్రం సమాధానం రాకపోతోంది.

# Can the elephant and dragon tango?

It has been a love-hate relationship all along. From the days of 'Hindi Chini bhai bhai' to skirmishes at Doklam, India and China the two giants of the Asian subcontinent have had a strained relations. Ironically as the two countries may be at loggerheads in their bilateral relations their trade relations have flourished all along.India and China, two of the world's oldest civilisations and most populous nations, mark 75 years of diplomatic ties in 2025. The journey has been fraught with both cooperation and conflict — ranging from the 1962 war and border disputes to robust economic engagement and shared global interests. Despite tensions, the two Asian giants have consistently found ways to engage, recognising that their bilateral relationship holds immense geopolitical and economic significance.As Chinese President Xi Jinping articulated in his message to Indian President Droupadi Murmu, the relationship should evolve into a "Dragon-Elephant tango." This metaphor underscores the potential for harmony despite fundamental differences in political and economic models. Their ability to find synergy will be crucial in the wake of a rapidly evolving global landscape — one increasingly shaped by protectionist tendencies from the United States under Donald Trump's administration.Donald Trump's return to the White House has heightened tariffs, and a reconfiguration of global alliances. Both India and China have faced the brunt of Trump's aggressive economic policies before —China through the US-China trade war and India through tariff hikes and restrictions on visa programs.Trump's presidency is forcing both nations to rethink their economic strategies. While, India has strategically aligned itself with the US on issues like the Indo-Pacific and Defence cooperation, it also values its autonomy in global affairs.Similarly, China sees India as a critical regional player whose participation in initiatives like BRICS and the Shanghai Cooperation Organisation (SCO) bolsters Beijing's vision of a multipolar world. In this context, India and China have the potential to deepen their engagement in areas where their interests converge, rather than allowing past disputes to dictate the future of their relationship.With Washington adopting more stringent trade policies, India and China can enhance bilateral trade by reducing dependence on Western markets. India's burgeoning digital economy, manufacturing sector and push for self-reliance (Atmanirbhar Bharat) could align with China's expertise in technology, infrastructure and supply chain management.Strategic agreements in sectors like renewable energy, pharmaceuticals and artificial intelligence could be mutually beneficial. The 2020 Galwan Valley clash remains a sore point, but recent efforts at de-escalation highlight a growing realisation that prolonged border tensions serve neither country.If both nations can establish more structured dialogues and confidence-building measures, it would prevent military conflicts from derailing broader diplomatic progress. India and China share a common interest in reforming global institutions like the United Nations, IMF and WTO to reflect the realities of the 21st century. As two major voices from the Global South, they can jointly push for a rebalanced global order that is less dominated by Western hegemony. The next phase of India-China ties will require a pragmatic approach that prioritises long-term gains over short-term rivalries.

# Siliguri corridor: India's fragile lifeline

The Siliguri corridor is not just a passage but a strategic artery vital to India's national integrity. As power dynamics evolve in the region, India must remain vigilant, continuously adapting its policies to secure this fragile yet indispensable lifeline A nation's lifeline can sometimes be as slender as a thread, for India, the Siliguri corridor is that vital strand connecting the heart to its northeastern limbs. The Siliguri corridor, often dubbed the "Chicken's Neck," is a narrow stretch of land in West Bengal that serves as the sole terrestrial link between India's northeastern States and the rest of the country. Flanked by Nepal to the west, Bhutan to the north, and Bangladesh to the south, this corridor's strategic importance cannot be overstated.The corridor is only about 22 kilometres wide at its narrowest point and approximately 200 kilometres long, making it one of the most sensitive chokepoints in the world. Its vulnerability has become a focal point in the complex geopolitical dynamics of South Asia, especially in light of recent developments involving Bangladesh and China. Bangladesh's deepening ties with China have raised eyebrows in New Delhi.The burgeoning relationship between Dhaka and Beijing encompasses extensive infrastructure projects, military cooperation and significant investments under China's Belt and Road Initiative (BRI). This growing camaraderie has led to concerns about China's expanding influence in India's immediate neighbourhood and the potential implications for the security of the Siliguri corridor.Adding to India's concerns is the recent statement by Nobel laureate Muhammad Yunus in China: "We are the only guardian of the ocean for all this region. So, this opens up a huge possibility. So this could be an extension of the Chinese economy. Build things, produce things, market things, bring things to China, bring it out to the whole rest of the world." Such remarks align with China's strategic vision and highlight the potential shift in Bangladesh's foreign policy, which could challenge India's dominance in the Bay of Bengal and its connectivity



to the northeast.The corridor's significance is multifaceted. Economically, it is the main artery for trade and transit between mainland India and its northeastern States. Militarily, it is crucial for the movement of Defence forces to and from the northeastern frontier, particularly in the context of India's border tensions with China.The 2017 Doklam standoff, where Indian and Chinese troops faced off near the tri-junction of India, Bhutan, and China, underscored the corridor's strategic sensitivity.Any disruption here could effectively sever India's access to its northeastern territories, posing a severe threat to national integrity. If the Siliguri corridor is "cut" or blocked, India's entire North East — comprising seven States — would be physically isolated from the rest of the country. This scenario could lead to economic paralysis, logistical nightmares, and security risks, making it a nightmare for India's defence establishment.Given the presence of active insurgent groups and China's influence in the region, the possibility of a blockade in times of conflict poses a major national security challenge.China's strategic manoeuvres in the region are not limited to its relationship with Bangladesh. The "Five Fingers" strategy, attributed to Mao Zedong, envisions Tibet as China's palm with Bhutan, Nepal, Arunachal Pradesh, Sikkim, and Ladakh as its five fingers, all purportedly awaiting "liberation."This doctrine reflects Beijing's broader ambitions in South Asia and highlights the geopolitical chessboard on which the Siliguri corridor sits. Moreover, China's economic engagements often lead to debt dependencies, a phenomenon termed the "debt trap." Countries ensnared in this trap may find themselves compelled to align with Beijing's strategic interests, sometimes at the expense of their sovereignty.Sri Lanka's handover of the Hambantota Port to China on a 99-year lease after struggling to repay Chinese loans is a cautionary tale that resonates in the region.India fears a similar scenario could unfold in Bangladesh, potentially compromising the security dynamics of the Siliguri corridor. The 'Thucydides Trap', a concept describing the tendency towards conflict when a rising power challenges an established one, is increasingly relevant in the Indo-China context.As China asserts itself more aggressively in South Asia, the strategic importance of the Siliguri corridor becomes even more pronounced. Ensuring its security is paramount for India to maintain regional stability and counterbalance China's expanding influence. India has undertaken several measures to bolster the corridor's security and infrastructure. Enhancements in road and rail connectivity aim to facilitate rapid military and civilian movement. The Government is actively developing alternative connectivity routes, such as the Bogibeel Bridge in Assam, the Kaladan Multi-Modal Transit Transport Project through Myanmar, and the Agartala-Akhaura rail link with Bangladesh, to reduce dependency on the Siliguri corridor.Additionally, military fortification in the region has been intensified. The presence of the Indian Army's 33 Corps, the deployment of additional Border Security Force (BSF) and Indo-Tibetan Border Police (ITBP) personnel and infrastructure upgrades along the Bhutanese and Nepalese frontiers aim to safeguard the corridor from potential incursions or blockades. However, the challenges remain formidable, requiring constant vigilance and proactive strategies.The need for a robust Defence strategy, diplomatic engagement with neighbouring countries, and infrastructure diversification is more urgent than ever. The Siliguri corridor is not merely a geographical passage but a linchpin in India's national security and regional strategy. As geopolitical currents shift, safeguarding this slender lifeline is imperative to ensure the unity and integrity of the nation.The Siliguri corridor remains a critical lifeline for India, linking its northeastern States to the rest of the country amid growing geopolitical tensions. As Bangladesh strengthens its ties with China, India's strategic concerns over the corridor's security have intensified. China's expanding influence in South Asia, coupled with historical territorial ambitions, underscores the corridor's vulnerability.Any disruption to this narrow stretch of land could have severe economic, logistical, and security consequences, potentially isolating India's northeastern States. India has taken proactive measures, strengthening infrastructure, fortifying military presence, and diversifying connectivity routes to mitigate risks. However, ensuring the corridor's security requires a multidimensional approach — combining military preparedness, strategic diplomacy and regional partnerships.By reinforcing alliances with Bangladesh, Bhutan, and Nepal, India can counterbalance China's growing footprint and safeguard its interests.The Siliguri corridor is not just a passage but a strategic artery vital to India's national integrity.As power dynamics evolve in the region, India must remain vigilant, continuously adapting its policies to secure this fragile yet indispensable lifeline.

# Growing burden of ADHD in India

Attention Deficit Hyperactivity Disorder (ADHD), is the most common neurobehavioral disorder that affects about two-seven per cent of children around the world. These may consequently lead to long-term negative outcomes in terms of poor educational achievement, lack of employment opportunities and various forms of delinquency. While, socially, the presence of a super-active child can also raise the level of anxiety among others around them, creating tension in relationships between the child and its parents and between the child and siblings. Other adult ADHD-related mental issues such as emotional imbalances pose additional challenges — anger management problems, mood swings, depression, and an inability to cope with maintaining any relationship or workplace stability. Also common are behavioural issues that could involve any form of addiction, substance abuse, or chronic boredom. The prevalence study in Coimbatore, called "Prevalence of Attention Deficit Hyperactivity Disorder in Primary School Children," suggested ADHD in children approximately 11.32 per cent, a number much higher than the global estimate. The highest prevalence was noted in children aged nine (26.4 per cent) and 10 (25 per cent).School-based and hospital data point to Indian ADHD prevalence varying from 4.7 per cent to 29.2 per cent. Many studies regarding child ADHD prevalence have spread throughout India's broad territory. Numerous research studies demonstrating prevalence rates have adopted a limited geographic focus which led to significant variations among observations. Research in Dehradun (North India) revealed a prevalence of 11.8 per cent of ADHD diagnoses. Results showed the ADHD prevalence among primary school children was 5.7 per cent in Belagavi South Indian locale and two neighbouring towns in the same area stated a 2.3 per cent prevalence. Research evidence indicates the ADHD prevalence gap between different regions stems from the combination of lower regional awareness and greater cultural tolerance for development differences along with local treatment stigmatisation and resource availability and assessment techniques and research methodologies. In diagnosing ADHD, a combination of screening and testing may include a behavioural analysis through a Conners Rating Scale. Treatments include stimulant-free medication such as atomoxetine and different types of talk therapy like Cognitive Behavioral Therapy (CBT) as well."Ethnic and cultural aspects have to be addressed when making such diagnoses, but education is of utmost importance. Indeed, the causes of ADHD are multifaceted and include genetic, neurobiological, and different environmental or psychosocial factors."Obtaining a diagnosis for ADHD in children is a multi-step process requiring collaboration between several medical specialists, including pediatric neurologists and child psychologists. The procedure involves the following steps:

a. Medical history: Parents as well as teachers could serve as primary sources revealing information regarding the student's academic performance and family's medical background. This is necessary for an ADHD diagnosis.

b. Behavioral assessment: Standardised forms will be filled out by caregivers as well as teachers detailing the behaviour and symptoms of the child in different environments. These assessments help identify patterns of inattentiveness, hyperactive actions and impulsive behaviours.

c. Physical examination: A thorough medical checkup will be conducted to determine whether other conditions are present that may cause ADHD-like symptoms. The practitioner could determine general physical health and check for hearing or vision issues.

d. Psychological testing: These include measures of general ability and other psychological tests that encompass cognitive skill and behaviour.

The growing rate of ADHD in India calls for immediate action to combat the hurdles that come along with this condition. Undoubtedly, the lack of societal resources to tackle mental health leads to more stigma. Setting aside India's social taboos on mental health would greatly aid with the ADHD problem and its ever-increasing weight on the country.

# Restore public trust in judiciary



With over five crore pending cases, opaque judicial appointments, and weak accountability, India's justice system urgently needs reforms to restore public trustRecently, in March 2025, a cash scandal has rocked the Delhi High Court when a fire at Justice Yashwant Varma's residence reportedly uncovered a large stash of cash, estimated by some to be as high as Rs 50 crore. It is worth trying to understand whether this is a rare case, or is it endemic. Let us recall a few other cases.One significant case involved Justice Soumitra Sen of the Calcutta High Court. In 2011, he became the first Indian judge to be impeached by the Rajya Sabha, for misappropriation of funds. Sen was accused of diverting approximately Rs 33 lakh while serving as a court-appointed receiver in a legal dispute, retaining the funds for personal use even after his elevation to the judiciary. He resigned before the Lok Sabha could impeach him. There was no criminal prosecution post-resignation.A 2012 RTI query revealed he retained post-retirement benefits, as no constitutional provision barred judges from resigning before impeachment completion.Another prominent instance is the 2009 cash-at-judge's-door scandal involving Justice Nirmal Yadav of the Punjab and Haryana High Court.A bag containing Rs 15 lakh (was allegedly delivered to her residence, intended as a bribe to influence a case. Initially misdelivered to another judge, the incident sparked a Central Bureau of Investigation (CBI). It appears the trial is continuing. In 2010, former Law Minister Shanti Bhushan and his son stirred controversy by alleging in a Supreme Court affidavit that eight of the previous 16 Chief Justices of India (CJIs) were corrupt. This was in support of his son Prashant Bhushan who had stated that there was corruption at the highest levels of judiciary.While, he did not provide detailed evidence in public, the statement pointed to a perceived systemic issue at the highest levels. This claim was followed by contempt proceedings against the Bhushans. The court did not take the case to any conclusion. The 2012 "cash-for-bail" scandal implicated CBI Special Judge Talluri Pattabhirama Rao, who was arrested for accepting a Rs five crore bribe to grant bail to mining baron Gali Janardhan Reddy in an illegal mining case.This incident exposed corruption in the lower judiciary, where delays and discretionary powers often create opportunities for illicit payments. Following an adverse report, the Supreme Court Collegium recommended his transfer to his parent court, the Allahabad High Court.While official investigations are ongoing as of March 21, 2025, the incident has fueled public outrage and debates about accountability, with critics arguing that a mere transfer is insufficient punishment for such alleged corruption.This has the effect of transferring corruption from one court to another by judicial action, apart from trivialising the criminal offence. Other notable cases include the 2019 CBI investigation into Justice Narain Shukla of the Allahabad High Court, accused of receiving illegal gratification to favour a medical college in a case. He received no punishment.These instances reflect a range of corrupt practices. Systemic factors like the massive backlog of cases — over five crore pending in the various Courts — exacerbate corruption. Litigants often pay bribes to secure favourable hearing dates or expedite orders. The lack of transparency in judicial appointments, inadequate accountability mechanisms and the judiciary's resistance to external oversight further compound the issue. For example, the in-house mechanism for addressing judicial misconduct, overseen by the Chief Justice of India, has been criticised as opaque and ineffective, with no FIR permitted against a judge without the CJI's approval.The courts are not too enthusiastic about providing information in RTI. These cases and underlying issues illustrate that corruption in the Indian judiciary spans both lower and higher courts, driven by a mix of individual greed, systemic inefficiencies, and weak enforcement of ethical standards. Public perception, as noted in Transparency International's 2013 Global Corruption Barometer (45 per cent of surveyed households viewed the judiciary as corrupt), continues to reflect this trend.The delays and adjournments in the courts make a fertile ground for corruption and arbitrariness. It is very easy and vitally necessary to correct these.


Here are three easy actions:

a) The average increase in the disposal of cases is about three to five per cent. The average vacancies in judicial appointments is over 20 per cent. If vacancies in sanctioned positions are filled, delays and backlogs would become history.

b) Article 14 guarantees equality before law. This is violated daily in our Courts. About 25per cent of cases are decided in less than a year whereas about 40 per cent languish for over three years. The simple principle of first in first out is violated widely.

c) Adjournments are a major bane of our courts. The law does not permit an adjournment because a lawyer is in another court. Most adjournments flout the law. We lack the ability if punishing wrongdoers if they have power or money.We can become amongst the top countries in terms of rule of law by very simple actions. Without this we cannot attain the position of a modern, advanced nation.







# ముంబయితో మ్యాచ్ - లక్నో జట్టులోకి కొత్త అస్త్రం!!




ఐపీఎల్ 2025లో లక్నో సూపర్ జెయింట్స్ పేలవ ప్రదర్శన కొనసాగుతోంది. ఈ సీజన్ లో ఇప్పటివరకు ఆడిన మూడు మ్యాచుల్లో రెండింటిలో ఓడిపోయి విమర్శలను మూటగట్టుకుంది. ప్రస్తుతం లక్నో పాయింట్ల పట్టికలో రెండు పాయింట్లతో -0.150 రన్ రేట్‌తో ఆరో స్థానంలో కొనసాగుతోంది. ముఖ్యంగా కెప్టెన్ రిషభ్ పంత్.. అటు కెప్టెన్‌గా, ఇటు బ్యాటర్‌గా విఫలమవుతున్నాడు. ఈ క్రమంలో ఇప్పుడు లక్నో జట్టుకు ఓ బిగ్ బూస్ట్ అందింది. ఆ జట్టులోకి కీలక ప్లేయర్ ఎంట్రీ ఇచ్చాడు.

**ఇంతకీ అతడెవరంటే?**

లక్నో క్యాంపులోకి ఆకాశ్ దీప్ జాయిన్ అయ్యాడు. అతడు జట్టుతో కలిసిన వీడియోను ఫ్రాంచైజీ సోషల్ మీడియాలో షేర్ చేసింది. ఆకాశ్ దీప్ హౌస్ లోకి వచ్చేశాడు అని రాసుకొచ్చింది. వీడియోలో ఆకాశ్ దీప్ కారులో నుంచి దిగి తన సహ ఆటగాళ్లతో కరచాలనం చేస్తూ కనిపించాడు.

**అసలు ఆకాశ్ దీప్ ఎంట్రీ ఆలస్యం ఎందుకంటే**

ఆకాశ్ దీప్.. ఆస్ట్రేలియా పర్యటనలో బోర్డర్ గావస్కర్ ట్రోఫీలో వెన్ను గాయంతో ఇబ్బంది పడ్డాడు. దీంతో అప్పటి నుంచి అతడు చికిత్స తీసుకుంటూనే ఉంటున్నాడు. 2024 డిసెంబరు నుంచి అతడు ఆటకు దూరంగా ఉన్నాడు. ఈ క్రమంలోనే అతడు ఐపీఎల్ ప్రారంభ మ్యాచులకూ దూరమయ్యాడు. ఇప్పుడు అతడు.. లక్నో నెక్స్ట్ ముంబయి ఇండియన్స్‌తో ఆడబోయే మ్యాచ్ కోసం ఎంట్రీ ఇచ్చాడు.

**ఎంతకీ కొనుగోలు చేసిందంటే?**

లక్నో... ఆకాశ్ దీప్‌ను ఐపీఎల్ 2025 వేలం పాటలో రూ.8 కోట్లకు కొనుగోలు చేసింది. చెన్నై సూపర్ కింగ్స్, పంజాబ్ కింగ్స్ తో పోటీ పడి మరీ అతడిని దక్కించుకుంది. ఆకాశ్ దీప్ 2022 నుంచి ఆర్సీబీ తరపున ప్రాతినిధ్యం వహించాడు. మొత్తం 8 ఐపీఎల్ మ్యాచులు ఆడాడు. అందులో 7 వికెట్లు తీశాడు. ఇప్పుడు ఇతడు లక్నో జట్టులోకి చేరడంతో బౌలింగ్ లైనప్ లో మరింత బలం వచ్చినట్టుంది. కెప్టెన్ పంత్ కు చేతికి కూడా కొత్త అస్త్రం చేరినట్టైంది. చూడాలి మరి ఇతడు ఎలాంటి ప్రదర్శన చేస్తాడో..

# చరిత్ర సృష్టించిన భువనేశ్వర్ కుమార్!!




ఐపీఎల్ స్వింగ్ కింగ్ భువనేశ్వర్ కుమార్ నిలకడ ప్రదర్శనను కొనసాగిస్తున్నాడు. ఈ క్రమంలోనే తాజాగా చిన్నస్వామి స్టేడియం వేదికగా గుజరాత్ టైటాన్స్ తో జరిగిన మ్యాచులో ఆల్ టైమ్ రికార్డ్ ను సెట్ చేశాడు. ఈ మ్యాచులో భువనేశ్వర్ కుమార్ (4-0-23-1) బౌలింగ్ ఫిగర్ ను నమోదు చేశాడు. తద్వారా ఈ మెగా లీగ్ లో అత్యధిక వికెట్లు తీసిన ఫాస్ట్ బౌలర్ల జాబితాలో చోటు సంపాదించుకున్నాడు.ఈ మ్యాచులో పవర్‌ప్లే లో గుజరాత్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌ను ఔట్ చేశాడు భువనేశ్వర్ కుమార్. ఐదో ఓవర్ నాలుగో బంతికి గిల్ భారీ షాట్ ఆడేందుకు ప్రయత్నించగా, లియామ్ లివింగ్‌స్టోన్ బంతిని అద్భుతమైన క్యాచ్ పట్టి పెవిలియన్‌కు పంపాడు. ఈ వికెట్ తోనే భువనేశ్వర్ కుమార్.. అత్యధిక వికెట్లు తీసిన ఫాస్ట్ బౌలర్ల జాబితాలోకి చేరాడు.అలానే వెస్టిండీస్ ఆల్ రౌండర్ డ్వేన్ బ్రావో రికార్డును సమం చేశాడు భువనేశ్వర్ కుమార్. బ్రావో, భువీ కలిసి ఇద్దరూ ఇప్పటివరకు ఐపీఎల్ లో 183 వికెట్లను పడగొట్టారు. బ్రావో 161 మ్యాచుల్లో ఈ అత్యధిక వికెట్ల (183) రికార్డును చేరగా, భువనేశ్వర్ కుమార్ కు 178 మ్యాచులు పట్టింది. 7.55 ఎకానమీతో ఈ వికెట్లు పడగొట్టాడు భువీ. ఇందులో రెండు సార్లు ఐదు వికెట్లు ప్రదర్శన ఉంది. మొత్తంగా ఈ ఐపీఎల్ ఆల్ టైమ్ వికెట్ టేకర్స్ లిస్ట్ లో మూడో స్థానాన్ని సంపాదించుకున్నాడు భువీ. భువనేశ్వర్ కుమార్ కన్నా ముందు చాహల్ (206), పీయూశ్ చావా (192) వికెట్లతో టాప్ పొజిషన్ లో ఉన్నారు.

అత్యధిక వికెట్లు తీసిన ఫాస్ట్ బౌలర్లు వీరే..

యుజ్వేంద్ర చహల్ - 206 వికెట్లు (161 ఇన్నింగ్స్‌లు)
పియూష్ చావ్లా - 192 వికెట్లు (191 ఇన్నింగ్స్‌లు)
డ్వేన్ బ్రావో - 183 వికెట్లు (158 ఇన్నింగ్స్‌లు)
భువనేశ్వర్ కుమార్ - 183 వికెట్లు (178 ఇన్నింగ్స్‌లు)
రవిచంద్రన్ అశ్విన్ - 183 వికెట్లు (211 ఇన్నింగ్స్‌లు)
సునీల్ నరైన్ - 181 వికెట్లు (177 ఇన్నింగ్స్‌లు)

# వివాదాల నడుమ పార్ట్ 3 ప్రకటన..!



మలయాళ సూపర్ స్టార్ మోహన్ లాల్ ప్రధాన పాత్రలో పృథ్వీరాజ్ సుకుమారన్ దర్శకత్వంలో రూపొందిన 'ఎల్ 2 : ఎంపురాన్' సినిమా ఇటీవల ప్రేక్షకుల ముందుకు వచ్చింది. మొదటి పార్ట్ లూసీఫర్ భారీ విజయాన్ని సొంతం చేసుకున్న నేపథ్యంలో కాస్త ఆలస్యంగా ఎల్ 2 అంటూ సీక్వెల్‌ను తీసుకు వచ్చారు. మొదటి పార్ట్‌తో పెద్దగా కనెక్షన్ లేకున్నా కొన్ని పాత్రలు కంటిన్యూ కావడంతో సినిమాకు మంచి స్పందన వచ్చింది. లూసీఫర్ చూసిన వారు కచ్చితంగా ఎల్ 2 సినిమాను ఎంజాయ్ చేస్తారు అనడంలో సందేహం లేదు. సినిమాకు పాజిటివ్ టాక్ రావడంతో మొదటి రెండు రోజుల్లోనే ఏకంగా రూ.100 కోట్ల వసూళ్లను సొంతం చేసుకుంది.ఒక వైపు ఎల్ 2 సినిమా భారీ వసూళ్లు నమోదు చేస్తూ ఉంటే మరో వైపు.. సినిమాలో హిందువులను కించపరిచే విధంగా సన్నివేశాలు ఉన్నాయంటూ తీవ్ర స్థాయిలో వ్యతిరేకత వస్తుంది. విలన్‌ను గుజరాత్‌కి చెందిన హిందూ ఉగ్రవాదిగా చూపించడంతో పాటు, జాతీయ స్థాయిలో ముఖ్య నాయకుడిగా ఎదిగినట్లు చూపించడంతో హిందువుల మనోభావాలు దెబ్బ తీసే విధంగా ఉన్నాయంటూ కొందరు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. హిందుత్వ సంస్థ ఆర్ఎస్ఎస్ ఈ సినిమాపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన విషయం తెల్సిందే. సినిమాలోని ఆ సన్నివేశాలను తొలగించాలని కొందరు డిమాండ్ చేస్తూ ఉంటే, కొందరు సినిమాను బ్యాన్ చేయాలని డిమాండ్ చేస్తున్నారు.దర్శకుడు పృథ్వీరాజ్ సుకుమారన్ తీరుపై విమర్శలు చేస్తూ, వ్యక్తిగత దాడులకు కూడా పాల్పడేందుకు ప్రయత్నాలు జరిగాయని టాక్. వివాదాలు ముదురుతున్న కొద్దీ సినిమాకు వసూళ్లు సైతం అదే స్థాయిలో నమోదు అవుతూ వచ్చాయి. లూసీఫర్ సూపర్ హిట్ అయినప్పటికీ ఎల్ 2 కి కాస్త ఎక్కువ సమయం తీసుకున్న పృథ్వీరాజ్ సుకుమారన్ ఎల్ 3 కి మాత్రం ఎక్కువ సమయం తీసుకోకుండా వెంటనే సీక్వెల్‌ను ప్రారంభించేందుకు రెడీ అవుతున్నట్లు సమాచారం అందుతోంది. మలయాళ సినీ వర్గాల ద్వారా అందుతున్న సమాచారం ప్రకారం ఎల్ 3 సినిమాను వచ్చే ఏడాదిలోనే పట్టాలెక్కించే విధంగా పృథ్వీరాజ్ సుకుమారన్ ప్లాన్ చేస్తున్నాడని టాక్.ఎల్ 2 సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా నిర్మాత, దర్శకుడు సినిమాకు మరో సీక్వెల్ ఉంటుంది అంటూ ప్రకటించారు. కనుక ఏ క్షణంలో అయినా ఎల్ 3 సినిమా పట్టాలెక్కే అవకాశాలు ఉన్నాయి. ఇటీవల ఎల్ 2 సినిమాను రీ సెన్సార్ చేయించిన కారణంగా వివాదం కాస్త అయినా సర్దుమనిగే అవకాశాలు ఉన్నాయి. ముఖ్యంగా విలన్ పాత్ర పేరును మార్చడంతో పాటు, చాలా డైలాగ్స్‌ను కట్ చేసి, కొన్ని సీన్స్‌లో లోగోను మార్చడం, పాత్రలను కట్ చేయడం, కొన్ని సీన్స్‌లోని షాట్స్‌ను మొత్తంగా తొలగించడం వంటివి చేయడంతో వివాదానికి ఫుల్ స్టాప్ పెట్టినట్లు అయింది. ఎల్ 2 సినిమా వివాదం నేపథ్యంలో ఎల్ 3 సినిమా ప్రకటన అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. లూసీఫర్‌ను తెలుగులో చిరంజీవి రీమేక్ చేయగా, ఎల్ 2 ను డైరెక్ట్ తెలుగులో రిలీజ్ చేశారు. ఎల్ 3 సైతం రీమేక్ ఉండకుండా తెలుగులో డబ్ అయ్యే అవకాశాలు ఉన్నాయి.

# అమ్మకు అచ్చు గుద్దిన అందం హీరోయిన్గా!



కోలీవుడ్ లో ఇప్పటికే మామ్ క్రేజ్ తో కొంత మంది భామలు హీరోయిన్లగా ఎంట్రీ ఇచ్చిన సంగతి తెలిసిందే. రాధ కుమార్తెలిద్దరు కార్తీక, తులసి ఇద్దరు ఎంట్రీ ఇచ్చారు. కానీ ఇండస్ట్రీలో వాళ్లు సక్సెస్ కాలేదు. కొన్ని సినిమాలు చేసి వెనుదిరిగారు. అలాగే యాక్షన్ కింగ్ అర్జున్ కుమార్తె ఐశ్వర్య కూడా లాంచ్ అయింది. కానీ ఆమె కూడా నిలదొక్కుకోలేకపోయింది. వివాహం చేసుకుని ఓఇంటిదైంది.కార్తిక కూడా పెళ్లి చేసుకుని స్థిరపడింది. ఇలా కెలికితే కొంత మంది భామల పేర్లు తెరపైకి వస్తాయి. అయితే ఇప్పుడా సెంటిమెంట్ ని బ్రేక్ చేస్తూ ముందకు సాగాల్సిన బాధ్యత ఈ నయ వారసురాళ్లపై ఉంది. సుందర్ .సి-ఖుష్బూలకు ఇద్దరు అందమైన కుమార్తెలు అవంతిక, ఆనందిత ఉన్నారు. అవంతిక అయితే అచ్చంగా అమ్మనే పోలి ఉంటుంది. ఖుష్బూ నోట్లో నుంచి ఊడిపడినట్లే ఉంటుంది.ఇటీవలే ఇద్దరు చదువులు కూడా పూర్తి చేసారు. ఈ నేపథ్యంలో అవంతిక మ్యాకప్ వేసుకోవడానికి రెడీ అవుతోంది. తాజాగా అమ్మడు ఓ ఫోటోషూట్ లో పాల్గొంది. బ్రౌన్ కలర్ బ్లౌజ్ పై షర్ట్ ధరించి నేలపై కూర్చుని కెమారాకి వివిధ భంగిమల్లో ఫోజులిచ్చింది. కవ్వించే కిల్లర్ లుక్ లో కట్టిపడేసింది. అమ్మడి ఎదపై సొగసైన టాటూ తో వావ్ అనిపించింది. రింగుల జుత్తు అంతే హైలైట్ అవుతుంది.ప్రస్తుతం ఈ ఫోటో నెట్టింట వైరల్ గా మారింది. అవంతిక స్పీడ్ చూస్తుంటే? నటిగా తెరంగేట్రం చేయడం కోసమే ఇలా సిగ్నేల్స్ పంపించిందని తెలుస్తోంది. తల్లిదండ్రులు ఇద్దరు సినిమా రంగంలోనే కొన సాగుతున్నారు. డాడ్ డైరెక్టర్ గా..మామ్ నటిగా పని చేస్తూనే ఉన్నారు. కాబట్టి సరైన టైమ్ చూసి అవంతి కను లాంచ్ చేయడమే ఆలస్యం.

# సిద్ధు జొన్నలగడ్డ 'జాక్'.. ట్రైలర్ ఎలా ఉందంటే?




టాలీవుడ్ స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ వరుస హిట్స్ తో ఫుల్ జోష్ లో ఉన్న విషయం తెలిసిందే. ఇప్పుడు ఆయన తన కొత్త మూవీ జాక్ తో ఏప్రిల్ 10వ తేదీన థియేటర్లలో సందడి చేసేందుకు సిద్ధమవుతున్నారు. బొమ్మరిల్లు భాస్కర్ దర్శకత్వం వహించిన ఆ సినిమాలో బేబీ ఫేమ్ వైష్ణవి చైతన్య హీరోయిన్ గా నటిస్తున్నారు.శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర బ్యానర్ పై బీవీఎస్ఎన్ ప్రసాద్ నిర్మిస్తున్న జాక్ మూవీ షూటింగ్ పూర్తైంది. దీంతో రిలీజ్ కు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు మేకర్స్. అదే సమయంలో ప్రమోషన్స్ లో స్పీడ్ పెంచారు. ఇప్పటికే మూవీపై ఆడియన్స్ లో మంచి అంచనాలు క్రియేట్ అవ్వగా.. జాక్ ట్రైలర్ ను గురువారం ఉదయం రిలీజ్ చేశారు.ఈస్ట్, నార్త్, సౌత్, వెస్ట్.. ఫోర్ సిటీస్.. ఫోర్ టెర్రరిస్ట్స్.. అంటూ ప్రకాష్ రాజ్ చెబుతున్న డైలాగ్ తో ట్రైలర్ స్టార్ట్ అయింది. నలుగురు టెర్రిరస్టులను పట్టుకునేందుకు టీమ్ ను సెట్ చేస్తారాయన. అదే సమయంలో క్రేజీ డైలాగ్ తో సిద్ధు ఎంట్రీ ఇచ్చారు. ఆయన బయట జాలిగా కనిపిస్తూ.. రకరకాల వేషాలతో కనిపించి సందడి చేశారు.అండర్ కవర్ ఆపరేషన్ చేసేందుకు సిద్ధూ.. మారువేషాల్లో తిరుగుతున్నట్లు తెలుస్తోంది. తన మిషన్ బటర్ ఫ్లై అని చెబుతాడు. ప్రైవేట్ స్పై ఏజెంట్ అని అర్థమవుతోంది. అప్పుడే హీరోయిన్ తో లవ్ లో పడతాడు. అయితే అసలు జాక్ కు మిషన్ కు ఏంటి సంబంధం? ఏం జరిగింది? టెర్రరిస్టులను పట్టుకున్నారా? అనేది సినిమాగా తెలుస్తోంది.అయితే సిద్ధు తన యాక్టింగ్ తో మరోసారి మెప్పించారు. తన కామెడీ టైమింగ్ తో అలరించారు. తన మార్క్ ను చూపించారు. ఆయన లుక్స్ ఎప్పటిలాగానే క్రేజీగా ఉన్నాయి. ప్రకాష్ రాజ్ తో సంభాషణలు బాగున్నాయి. యాక్షన్ సన్నివేశాల్లో హీరో అదరగొట్టారు. యాక్షన్, ఫన్.. రెండు సమానంగా పంచనున్నట్లు తెలుస్తోంది.అదే సమయంలో కంటెంట్ స్పెషల్ గా ఉంది. బ్యాక్ గ్రౌండ్ స్కోర్.. బాగుందనే చెప్పాలి. నిర్మాణ విలువలతోపాటు సినిమాటోగ్రఫీ అదిరిపోయాయి. కొంచెం క్రాక్ అని ట్యాగ్ లైన్ ఇవ్వగా.. అందుకే తగ్గట్లే మూవీ ఉంటుందని ట్రైలర్ చెబుతోంది. సినిమాపై ఉన్న అంచనాలను పెంచుతోంది. మరి జాక్ మూవీ ఎలాంటి హిట్ అవుతుందో.. సిద్ధు ఎలా అలరిస్తారో వేచి చూడాలి.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM